Vol/సంపుటి: 1 | No./సంచిక: 341 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in మంగళవారం, 11 జూలై 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

ఉమ్మడి పౌరస్మృతిని అంగీకరించం

అది ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం: కేసీఆర్

- భిన్నత్వంలో ఏకత్వానికి భంగం
- ప్రజలను విభజించే కుట్ర..
- బిల్లును వ్యతిరేకిస్తామని స్పష్టీకరణ
- ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఖాలీద్ సయీపుల్లాతో సీఎం కేసీఆర్ భేటీ

హైదరాబాద్ జూలై10(యదార్థవాది) దేశాభివృద్ధిని విస్మరించి ఇప్పటికే పలు రకాలుగా దేశ ప్రజల నడుమ చిచ్చు పెడుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం. ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్) పేరుతో మరోమారు దేశ ప్రజలను విభజించేందుకు కుయుక్తులు పన్నుతున్నదని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధ్వజమెత్తారు. విభిన్నప్రాంతాలు, జాతులు, మతాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతులు కలిగి, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన భారత ప్రజల ఐక్యతను చీల్చేందుకు కేంద్ర ప్రభుత్వ తీసుకునే నిర్ణయాలను తాము నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తామని, అందులో భాగంగానే ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) బిల్లును వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. యూసీసీ బిల్లుతో దేశంలో ప్రత్యేక సంస్కృతి కలిగిన గిరిజనులు, పలు మతాలు, జాతులు, ప్రాంతాలతో పాటుగా హిందూ మతాన్ని ఆచరించే ప్రజలు అయోమయానికి లోనవుతున్నారని సీఎం కేసీఆర్ అన్నారు. దేశ ప్రజల అస్థిత్వానికి వారి తరతరాల సాంప్రదాయ సాంస్కృతిక ఆచార వ్యవహారాలకు గొడ్డలిపెట్టుగా మారిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న యూసీసీ బిల్లును వ్యతిరేకించాలని, తద్వారా దేశ ఐక్యతకు పాటు పడాలని కోరుతూ సోమవారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఖాలీద్ సయీపుల్లా రెహ్మాని ఆధ్వర్యంలో బోర్డు కార్యవర్గం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌తో సమావేశమైంది. సమావేశంలో ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్, మంత్రులు మహమూద్ అలీ, కేటీఆర్, బోర్డు కార్యవర్గ సభ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ 'కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న యూసీసీ నిర్ణయం దురుద్దేశంతో కూడుకున్నదని స్పష్టమౌతున్నది. దేశంలో ఎన్నో పరిష్కరించాల్సిన సమస్యలున్నా పట్టించుకోకుండా గత తొమ్మిదేండ్లుగా దేశ ప్రజల అభివృద్ధిని ప్రజా సంక్షేమాన్ని విస్మరించింది బీజేపీ ప్రభుత్వం. దేశంలో పనులేమీ లేనట్టు.. ప్రజలను రెచ్చగొట్టి అనవసరమైన గొడవలు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకునేందుకే యూసీసీ అంటూ

మిగతా 2లో..

గతేడాది వాగ్దానం మరిచారు

- ఆలస్యం జరిగినా వర్షాలు పడతాయి
- బోనాల రంగంలో
- మాతంగి స్వర్ణలత భవిష్యవాణి

హైదరాబాద్ జూలై10(యదార్థవాది) సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర వైభవంగా జరుగుతున్నది. అమ్మవారి బోనాల కార్యక్రమంలో భాగంగా కీలక ఘట్టమైన రంగం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. 'ప్రజలు చేసిన పూజలు సంతోషంగా అందుకున్నా. గతేడాది మీరు ఇచ్చిన వాగ్దానం మరిచారు. కావాల్సిన బలాన్ని ఇచ్చాను.. మీవెంటే నేను ఉంటా. వర్షాలు

మిగతా 2లో..

2లో..

మణిపూర్ అల్లర్లపై సుప్రీం విచారణ

- 5,995 వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు
- కస్టడీలో 6,745 మంది
- ఇప్పటివరకు 142 మంది మృతి
- సుప్రీం కోర్టుకు నివేదిక సమర్పించిన రాష్ట్రం

ఉత్తరాదిలో కుంభవృష్టి

- భారీ వర్షాలతో జనజీవనం అతలాకుతలం
- హిమాచల్‌లో పొంగి ప్రవహిస్తున్న బియాస్ నది
- వర్షాల కారణంగా 22 మంది మృతి

2లో..

2లో..

15 సంవత్సరాలుగా ట్రై చేస్తున్నా ఎమ్మెల్యే కాలేని పవన్

- ఎందరో నటులు ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు అయ్యారు
- ఆయన జనసేనని కాదు చంద్రబాబు సేనాని
- పవన్ విమర్శలకు మంత్రి అమర్ నాథ్ కౌంటర్

రైతుల ఆత్మ హత్యలు లేని తెలంగాణ

- ఢిల్లీకి గులాం చేసే పార్టీలు మనకొద్దు
- బిఆర్ఎస్ తోనే తెలంగాణ ప్రజల అత్మ గౌరవం
- బిజెపి కాంగ్రెస్ నటించే పార్టీలు
- బెట్ డేటెడ్ లీడర్ల మాటలు నమ్మొద్దు
- రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి జూలై 10(యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర ప్రజల అత్మ గౌరవం కాపాడే పార్టీ భారతీయ రాష్ట్ర సమితి అని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావ్ అన్నారు. సోమవారం మల్కపూర్ గోకుల్ ఫంక్షన్ హాల్ లో సంగారెడ్డి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. టి ఎస్ హెచ్ డి సి చేర్మెన్ చింతా ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీకి గులాం గిరి చేసే కాంగ్రెస్ బిజెపి పార్టీలను నమ్మరదని అన్నారు. రాష్ట్ర ప్రజల అత్మ గౌరవం

మిగతా 2లో..

2లో..

అట్టహాసంగా తానా సభలు

- వెంకయ్య నాయుడు ప్రారంభోపన్యాసం..
- హాజరైన తెలుగు రాష్ట్రాల ప్రముఖులు



సీఎం పదవికి జగన్ అనర్హుడు

- ఏలూరులో చెట్ల కింద చదువులు..
- ట్విట్టర్ వేదికగా పవన్ పోస్టు

ఏలూరు జూలై10(యదార్థవాది) ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ కు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి పంచ్ ఇచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. 'చెట్ల కింద చదువులు చూడాలంటే ఎక్కడో మారుమూల పల్లెలకు వెళ్లాల్సిన అవసరం లేదు. జిల్లా కేంద్రం ఏలూరు నగరంలో ఉన్న ప్రభుత్వ కళాశాలకు వెళ్తే చాలు. పథకాలకు పేర్లు పెట్టుకోవడం మీద ఉన్న శ్రద్ధ కాలేజీకి భవనం నిర్మించడంపై పెట్టాలి. 300మంది చదువుతున్న ఈ కాలేజీకి ఐటన్ నొక్కి బిల్డింగ్ కట్టించు జగన్' అంటూ పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ తాజా వ్యాఖ్యలతో జగన్‌పై సోషల్ మీడియాలో మరోసారి

మిగతా 2లో..

అవసరమైతే సీతక్కను సీఎంను చేస్తాం

తానా సభల్లో రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,జూలై10(యదార్థవాది) వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. తానా సభల్లో రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో దళితులు, గిరిజనులకు పెద్ద పీట వేస్తామన్నారు. అవసరమైతే సీతక్కను ముఖ్యమంత్రిని చేస్తామని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే దళితులు, గిరిజనులకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని రేవంత్‌ను ఎన్నారైలు కోరారు. దీనికి సమాధానంగా రేవంత్.. అవసరమైతే సీతక్కను సీఎం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన, ఎస్సీ, ఎస్టీల పక్షాన నిలుస్తుందన్నారు. దళితుడైన మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిని చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చేసి దళితులు, గిరిజనులకు అనుకూలంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా ముఖ్యమంత్రులు కావొచ్చన్నారు. పని చేసే వారికి గౌరవం కచ్చితంగా దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో పైరవీలు చేసుకోవాల్సిన అవసరం లేదని రేవంత్ అన్నారు.

అతీతంగా, దేశ ప్రజల సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడాలని, దేశంలోని గంగ జమునా తహజీబ్‌ను రక్షించేందుకు ముందుకు రావాలని, తమ అభ్యర్థనను అర్థం చేసుకుని, తక్షణమే స్పందిస్తూ.. ఉమ్మడి పౌర స్మృతి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించినందుకు దేశ ప్రజలందరి తరపున, బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు సీఎం కేసీఆర్‌కు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కార్యవర్గం ధన్యవాదాలు తెలిపింది.

సీఎం పదవికి జగన్ అనర్హుడు

మొదటిపేజీ తరువాయి..

విమర్శల వర్షం కురుస్తోంది. బటన్ నొక్కుడు సీఎం అని.. బటన్ పనిచేయడం లేదని పలువురు ఎద్దేవా చేస్తూ పోస్టులు పెడుతున్నారు. మరోవైపు వాలంటీర్లపై పవన్ చేసిన ఆరోపణలకు సమాధానం ఇవ్వకుండా ప్రభుత్వం వాలంటీర్లను రెచ్చగొట్టి ధర్నాలు, దిష్టిబొమ్మ దహనాలు చేయిస్తోందని. విమర్శలకు జవాబులు చెప్పలేని ఈ ప్రభుత్వం ఎదురుదాడులకు దిగడం సిగ్గుచేటు అని జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం 2024లో ఇంటికి వెళ్లడం ఖాయమని లేకపోతే ఏపీ మరింత సర్వనాశనం కావడం ఖాయమని పలువురు వ్యాఖ్యలు చేస్తున్నారు.ఏలూరు జిల్లాలో వారాహి విజయ యాత్ర రెండో విడతను పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'జగన్ ఎక్కడి నుంచో ఊడి పడలేదు మన కంటే ఎక్కువా కాదు. ప్రజల్లో ఒకడు. మనం స్వేదం చిందించి కట్టిన పన్నులకు ధర్మకర్తగా ఉండాలని మాత్రమే ఆయనను నమ్మి బాధ్యతలు అప్పగించాం. దానిని జగన్ నిలబెట్టుకోలేకపోయారు' అంటూ ఎద్దేవా చేశారు. ప్రజలకు తెలియకుండానే రూ.1.18 లక్షల కోట్ల అప్పు చేసి దానికి కనీసం లెక్కలు కూడా సరిగా చెప్పని జగన్ సీఎం పదవికి పూర్తిగా అనర్హుడు అని పవన్ స్పష్టం చేశారు. జగన్ పాలనలో వ్యవస్థల విచ్ఛిన్నం, చట్టాల ఛిన్నాభిన్నం అవుతున్న తీరు చూశాక ఇక నుంచి జగన్ అని ఏకవచనంతోనే సంబోధిస్తానని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఇప్పటికే జగన్ ఇతర పార్టీల పథకాల పేర్లు మార్చి తాను గొప్పగా చెప్పుకోవడంపై ఏపీ వ్యాప్తంగా ప్రజలు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. తాజాగా అదే అంశాన్ని పవన్ కళ్యాణ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారని ఆయన అభిమానులు ఆరోపణలు చేస్తున్నారు.

పాలమూరు సభకు ప్రియాంక

హైదరాబాద్ జూలై10 (యదార్థవాది) సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో మాజీ మంత్రి జూపల్లి కృష్ణా రావు భేటీ అయ్యారు. త్వరలో జూపల్లి కాంగ్రెస్‌లో చేరనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం ఉదయం భట్టి నివాసానికి చేరుకున్న ఆయన కొద్దిసేపు సీఎల్పీ నేతతో ముచ్చటించారు. పాదయాత్ర విజయవంత పై భట్టికి జూపల్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జూపల్లి మీడియాతో మాట్లాడుతూ కొల్లాపూర్‌లో జరగబోయే బహిరంగ సభకు రావాలని భట్టిని కోరినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై అనేక విషయాలు యాత్రలో తెలుసుకున్నట్లు భట్టి చెప్పారన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా నేతలంతా కలిసి మాట్లాడుకున్నట్లు తెలిపారు. సభకు జాతీయ నేతలు రాబోతున్నారని సభను సక్సెస్ చెయ్యాలని చూస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల నుంచి నేతల చేరికలు ఉంటాయన్నారు. కూచుకుల్లా దామోదర్ రెడ్డి ఆయన కుమారుడు, మేఘా రెడ్డితో పాటు చాలామంది నేతలు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు జూపల్లి కృష్ణారావు వెల్లడిరచారు.జూపల్లి కాంగ్రెస్‌లో చేరుతున్నందుకు ధన్యవాదాలు అని భట్టి అన్నారు. జూపల్లి చేరిక పార్టీకి, రాష్ట్రానికి ఉపయోగపడుతుందన్నారు. చేరిక సమయంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని.. సభ ద్వారా తెలంగాణ సమాజానికి ఓ మెసేజ్ వెళ్లనుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నేతలు క్యాడర్ కదిలిరావాలని పిలుపునిచ్చారు. పాలమూరు సభ డేట్, ప్రియాంక గాంధీ షెడ్యూల్‌ను ఏఐసీసీ పెద్దలు ప్రకటిస్తారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

ఉత్తరాదిలో కుంభవృష్టి

న్యూఢిల్లీ జూలై10 (యదార్థవాది) ఉత్తర భారతదేశాన్ని భారీ వర్షాలు వణికిస్తున్నాయి. దేశరాజధాని ఢల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ`కశ్మీర్ సహా ఉత్తరాదిలోని చాలా ప్రాంతాల్లో ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుంభవృష్టిగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. రోడ్లు దెబ్బతిన్నాయి. పలు చోట్ల కొండ చరియలు విరిగిపడు తున్నాయి. యమున సహా పలు నదులు పొంగి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. దీంతో వరద పోటెత్తి పలు ప్రాంతాలు నీటిలో చిక్కుకుపోయాయి. వర్షాల కారణంగా జరిగిన ప్రమాదాల్లో మొత్తం 22 మంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ`కశ్మీర్ లో 17 మంది ప్రాణాలు కోల్పోగా యూపీ, ఢల్లీ, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఐదు మరణాలు నమోదయ్యాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా గత రెండు రోజులుగా హిమాచల్ ప్రదేశ్‌ని భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఆ రాష్ట్రంలో కురిసిన వర్షానికి బియాస్ నది సహా అనేక నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. దీంతో ఆ నీరంతా గ్రామాల్లోకి చేరడంతో జనజీవనం పూర్తిగా స్తంభించింది. ప్రముఖ పర్యాటక ప్రాంతం మనాలీలో వరదలు బీభత్సం సృష్టించాయి. వరద ఉద్ధృతికి దుకాణాలు, కార్లు కొట్టుకుపోయాయి. బియాస్ నది ఉగ్రరూపం దాల్చడంతో మరో టూరిస్ట్ స్పాట్ కులూలోనూ దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు మండీ జిల్లాలోనూ పరిస్థితులు బాగోలేవు. అక్కడ వరద ఉద్ధృతికి ఓ ఉక్కు వంతెన కొట్టుకు పోయింది. హిమాచల్ ప్రదేశ్ లోని 10 జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో 14 చోట్ల పెద్ద ఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. 13 ప్రాంతాలను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. రాష్ట్రంలో 700 రహదారులను మూసివేశారు. మరోవైపు చండీగఢ్, హరియాణా రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. చండీగఢ్ లో ఇప్పటి వరకు 322.2 మి.మీ, హరియాణాలోని అంబాలాలో 224.1 మి.మీ వర్ష పాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. పశ్చిమ హిమాలయ ప్రాంతం, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢల్లీ, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఇక పశ్చిమ భారతదేశం, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, గుజరాత్ లోని ఘాట్ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. మూడు రోజుల తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని పేర్కొంది.'రాబోయే ఐదు రోజుల్లో పశ్చిమ బెంగాల్, సిక్కిం, అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్ లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశాలో భారీ వర్షాలు కురుస్తాయి. జులై 10న జార్ఖండ్, జులై 12 మధ్య బీహార్ లోని అండమాన్ నికోబార్ దీవుల్లో వర్షాలు కురుస్తాయి' అని ఐఎండీ తెలిపింది. మరోవైపు మధ్యప్రదేశ్ లో రాబోయే ఐదు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. అదేవిధంగా దక్షిణ భారతదేశం కోస్తా కర్ణాటక కేరళలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. దేశ రాజధాని ఢల్లీలో రికార్డు స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఢల్లీలోపాటు రాజధాని ప్రాంతంలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వానలకు నగరంలో యమునా నదికి వరద పోటెత్తింది. నదిలో వరద ప్రవాహం ప్రమాద స్థాయికి చేరింది. అయితే హస్తినకు మరో ముప్పు పొంచిఉన్నది. రెండు రోజుల్లో ఢల్లీని భారీ వరద తాకనుంది. ఇప్పటికే రాజధానిలో కురుస్తున్న వర్షాలతో ఎక్కడి నీరు అక్కడే నిలిచి పోయాయి. వీటికి ఎగువ రాష్ట్రం నుంచి వచ్చే వరద తోడవనుంది. కాగా, దేశ రాజధానిలో 41 ఏండ్ల గరిష్టస్థాయిలో వర్షపాతం నమోదైంది. ఢల్లీలో ఒకేరోజు 153ఎంఎం వర్షపాతం నమోదవడంతో 1982 తర్వాత ఈ స్థాయిలో వర్షాలు కురవడం ఇదే తొలిసారని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఈ వర్షాకాలం సీజన్‌లో ఢల్లీలో ఇదే అత్యధిక వర్షపాతమని అధికారులు తెలిపారు. భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉండటంతో ఢల్లీవాసులు అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ యల్లో అలర్ట్ జారీ చేసింది.

పెన్సిల్వేనియా కన్వెన్షన్ కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభోపన్యాసం చేశారు. తెలుగు భాష గొప్పతనం గురించి మాట్లాడిన ఆయన.. భాషను కాపాడటంలో తానా చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా తానా ప్రతినిధులు వెంకయ్యనాయుడును ఘనంగా సత్కరించారు.సద్గురు జగ్గీ వాసుదేవ్ ఆధ్యాత్మిక జీవితం గురించి ప్రసంగించారు. జొన్నవిత్తుల రాసిన పాటకు స్థానిక డ్యాన్స్ స్కూల్ విద్యార్థులు డ్యాన్స్ చేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఫ్యాషన్ షోకు కూడా మంచి స్పందన వచ్చింది. కృష్ణుడి రూపంలో రూపొందించిన ఎన్టీఆర్ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాగ్నిజంట్ సీఈవో ఎస్ రవికుమార్, సినీ గేయ రచయిత చంద్రబోస్, మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, ప్రైమ్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ ప్రేమ్‌సాగర్ రెడ్డి, తెలంగాణ అమెరికన్ అసోషియేషన్ (టాటా) వ్యవస్థాపకుడు పైళ్ల మల్లారెడ్డి తదిరుతరులను సత్కాన్ఫరెన్స్ సమన్వయ కర్త రవి పొట్లూరి, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ఛైర్మన్ బండ్ల హనుమయ్య తదితరులు ఈ సందర్భంగా ప్రసంగించారు. సినీ సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత కచేరి ఆహుతులను అలరించింది. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమిస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. తానా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. తనా మహాసభలు ప్రత్యేకమైనవని, మనం ఎక్కడున్నా అంతా ఒక్కటే అని చాటుతున్నాయని ఎర్రబెల్లి అన్నారు. ప్రవాసులు స్వదేశం, రాష్ట్రాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అందరం కలిసి తెలుగు రాష్ట్రాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దగలమని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ప్రవాసులు గర్విస్తున్నారని ఎర్రబెల్లి చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని వ్యాఖ్యానించారు. సమావేశంలో తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బీఆర్ఎస్ నేత కర్నె ప్రభాకర్, ప్రవాస నేతలు పాల్గొన్నారు.

మణిపూర్ అల్లర్లపై సుప్రీం విచారణ

న్యూఢిల్లీ జూలై10 (యదార్థవాది) ఓ తెగకు రిజర్వేషన్లు కల్పించడాన్ని నిరసిస్తూ మణిపూర్‌లో చెలరేగిన **అల్లర్లు** హింసాత్మకంగా మారి.గత రెండు నెలల నుంచి మణిపూర్ నిరసనలు, ఆందోళనలతో అట్టుడికి పోతోంది. మణిపూర్ హింసకు సంబంధించి దాఖలైన పిటిషన్లను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహా నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా మణిపూర్‌లో ఇప్పటి వరకు చోటు చేసుకున్న పరిణామాలపై ఆ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించింది. ఇప్పటి వరకు 142 మంది మరణించారని నివేదికలో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. 5,995 ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయని, 6,745 మందిని కస్టడీలోకి తీసుకున్నామని తెలిపింది. ఉద్రిక్త పరిస్థితులను అదుపులో ఉంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని చెప్పింది. ఆరు కేసులను సీబీఐకి బదిలీ చేశామని, దర్యాప్తు కొనసాగుతోందని కోర్టుకు మణిపూర్ ప్రభుత్వం తెలిపింది. ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్ జిల్లాల్లోనే హింస అధికంగా జరిగిందని, ఈ ప్రాంతాల్లోనే 5 వేలకు పైగా ఘర్షణలు చోటు చేసుకున్నాని పేర్కొంది. మరణాలు కూడా ఈ జిల్లాల్లోనే అధికంగా చోటు చేసుకున్నాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించి, శాంతి భద్రతలను కాపాడినట్లు తెలిపింది. 124 పారామిలటరీ బలగాలు, 184 ఆర్మీ బలగాలను రంగంలోకి దించినట్లు చెప్పింది.

గతేడాది వాగ్దానం మరిచారు

మొదటిపేజీ తరువాయి..

తప్పనిసరిగా వస్తాయి. మీరు భయపడవద్దు. ఆలస్యమైనా వానలు తప్పనిసరిగా వస్తాయి. ప్రజలు ఎలాంటి భయాందోళన చెందవద్దు. ఐదు వారాలు తప్పనిసరిగా నైవేద్యాలు సమర్పించాలి. ఏ పూజలు చేసినా సంతోషంగా అందుకుంటున్నా' అని స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. కాగా, రంగం కార్యక్రమం నేపథ్యంలో మహంకాళి ఆలయంలో భక్తులకు అమ్మవారి దర్శనం నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. భవిష్యవాణి వినేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతరకుఎలాంటి ఆటంకం లేకుండా ఏర్పాట్లు జరిగాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అమ్మవారు భవిష్యవాణిలో బోనాల కార్యక్రమం బాగా జరిగిందని చెప్పడం సంతోషంగా ఉందని చెప్పారు. రాష్ట్ర పండుగ అయిన బోనాలకు అన్ని శాఖలు సహకరించాయని తెలిపారు. మహంకాళి బోనాల్లో ప్రధాన ఘట్టమైన రంగం కార్యక్రమం ఘనంగా జరిగింది. మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఈ కార్యక్రమంతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ మరికాసేపట్లో పోతరాజుల ఊరేగింపు, ఘటోత్సం జరుగుతాయన్నారు. లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, రాత్రి అంతా దర్శనాలు జరిగాయని చెప్పారు. సీఎం కేసీఆర్ మంత్రులు, వివిధ పార్టీల పెద్దలు దర్శనం అమ్మవారిని దర్శనం చేసుకున్నారని వెల్లడిరచారు. ఒకప్పుడు రాజకీయ నేతలు దర్శనం తరువాత వర్షాలు పడాలి అని కోరుకునే వారని చెప్పారు. 2014 తరువాత రైతాంగం అంతా సంతోషంగా ఉన్నారని వెల్లడిరచారు. బోనాలకు సహకరించిన అన్ని విభాగాలకు ధన్యవాదాలు తెలిపారు.

రైతుల ఆత్మ హత్యలు లేని తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

కపాడే పార్టీ బి అర్ ఎస్ పార్టీ అని పేర్కొన్నారు. బిఅర్ఎస్ పార్టీ కోసం కష్ట పడిన ప్రతి కార్యకర్తను కాపాడుకాంటామని అన్నారు. రాష్ట్రంలో మళ్ళీ అధికారలోకి వచ్చేది బిఅర్ఎస్ పార్టీ అని తెలిపారు.రాష్ట్రంలో రైతు సంక్షేమం కొరుకొన్న ఏకైక ప్రభుత్వం కేసీఅర్ ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీల్లో మాటలు తప్ప చేతలు లేవని అన్నారు. నేడు రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు లేవని తెలిపారు. ఉమ్మడి జిల్లాల్లో 10 కి పది స్థానాలు బిఅర్ఎస్ పార్టీ గెలువడం ఖాయమని పేర్కొన్నారు. ప్రజలు ఔట్ డేటెడ్ లీడర్ల మాటలు నమ్మొద్దుని అన్నారు. తెలంగాణ రాష్ట్రని బిజెపి మోసం చేసిందని,20 వేల కోట్ల రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వల్సింది పోయి రైల్వే డబ్బుల పరిశ్రమను ఇచ్చిందని అన్నారు. బిజెపి ఏనాడు తెలంగాణ అభివృధి కోరలేదని అన్నారు. రాష్ట ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో అన్ని రంగాల్లో అభివృధి సాదిస్తున్నమని తెలిపారు.4400 కోట్లతో సంగమేశ్వర భసవేశ్వర ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. సాగు త్రాగు నీరు ప్రాజెక్టులు పూర్తి అవుతే జిల్లాలో మూడు లక్షల 80 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. నూతన మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రభు గౌడ్ వైస్ ఛైర్మన్ ఖాజా డైరెక్టర్ల అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ ఛైర్మన్ బొంగుల విజయలక్ష్మి సిడిసి ఛైర్మెన్ బుచ్చిరెడ్డి గ్రంథాలయ ఛైర్మెన్ నరహరి రెడ్డి డిసిసిబి వైస్ ఛైర్మన్ పట్నం మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

15 సంవత్సరాలుగా ట్రై చేస్తున్నా ఎమ్మెల్యే కాలేని పవన్

విశాఖపట్నం జూలై10 (యదార్థవాది) జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో **ఎంజాయ్** స్టార్ అని.. ఆంధ్రలో గంజాయి స్టార్ అని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. పొలిటికల్ సైడ్ హీరో, తిరుగుబోతు సంసారం గురించి మాట్లాడితే ఎలా ఉంటుందో, పవన్ కళ్యాణ్ రాజకీయాల గురించి మాట్లాడితే అలాగే ఉంటుందన్నారు. పవన్ నిరాశ, ఆవేదన బాధతో ఉన్మాదిలా మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడు మాట్లాడాల్సిన మాటలేనా అవి అని గుడివాడ అమర్‌నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ చేసిన వ్యాఖ్యలను, వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అంటారని పవన్‌ను ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ జనసేనాని కాదని, చంద్రబాబు సేనాని అని ఎద్దేవా చేశారు. జనసేనను టీడీపీలో కలిపి వేయచ్చు కదా అని ప్రశ్నించారు. వేర్వేరు బ్యానర్‌లో ఉంటేనే డబ్బులు వస్తాయని కలపడం లేదన్నారు. వెబ్ సిరీస్‌లా వారాహి యాత్ర ఉందన్నారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను వైసీపీ ఖండిస్తోందన్నారు. పవన్, చంద్రబాబు, లోకేష్ కలసి తిరగవచ్చు కదా అని ప్రశ్నించారు. వారు అధికారంలోకి వస్తే పథకాలు తీసేస్తామని, వలంటిర్ వ్యవస్థను రద్దు చేస్తామని చెపొచ్చు కదా అని గుడివాడ అమర్‌నాథ్ ప్రశ్నించారు.వలంటీర్లు ఎక్కడ అమ్మాయిలు ఉన్నారో ఆ సమాచారం ఇస్తున్నారని విమర్శలు చేస్తున్నారన్నారు. ఏపీ వాలంటీర్ వ్యవస్థను కించ పరిచేలా పవన్ వ్యాఖ్యలు చేశారన్నారు. ఈ రాష్ట్రంలో పవన్‌ను చూస్తేనే ఎక్కడ కనిపిస్తే తాళి కట్టేస్తారేమోనని ఆడపిల్లలు భయపడుతున్నారని గుడివాడ అమర్‌నాథ్ పేర్కొన్నారు. వాలంటీర్లు విమెన్ ట్రాఫికింగ్‌కు పాల్పాడుతున్నారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్‌కు మంత్రి అమర్‌నాథ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఏపీలో ఆడపిల్లలు పవన్ చూసి భయపడుతున్నారని అన్నారు. ఎక్కడ రోడ్డుపై కనిపిస్తే తాళి కట్టేస్తారో అని జడుసుకుంటున్నారని అన్నారు. ఏ ముహూర్తాన ఆయనకు కల్యాణ్ అని పేరు పెట్టారో దాన్ని సార్థకం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ తన కోసం ఎదగడం మానేసి చంద్రబాబు కోసం పని చేస్తున్నారని, అందుకే జగన్‌పై వైసీపీ లీడర్లపై తీవ్ర విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. జగన్‌తో పోల్చుకునే అర్హత కూడా పవన్ కళ్యాణ్‌కు లేదన్నారు. ఆయన 2011లో పార్టీ పెట్టి అధికారంలోకి వచ్చారని వివరించారు. పవన్ కళ్యాణ్ 2008 నుంచి ట్రై చేస్తున్నారని ఏం చేశారని ప్రశ్నిం చారు. తిరుగుబోతు సంసారం, కాపురాల గురించి మాట్లాడితే ఎలా ఉంటుందో పవన్ కల్యాణ్ రాజకీయల గురించి మాట్లాడితే అలా ఉంటుందన్నారు. తీవ్ర నిరాశతో మాట్లాడిన మాటలుగా ఉన్నాయన్నారు. రాజకీయంగా ఎదుగుదల లేదు, ఎమ్మెల్యేను కాలేను. ఎవరూ ఓట్లు వేయరు, రాజకీయాలకు పనికి రాను అని అనుకుంటున్నారన్న ఆవేదనతో చేసిన వ్యాఖ్యలుగా చూడాలన్నారు. అందుకే ఉన్మాది మాట్లాడిన మాట్లాడు తున్నారని విమర్శించారు. ఒక రాజకీయ పార్టీని నడిపే అధ్యక్షుడు మాట్లాడాల్సిన మాటలేనా అని అమర్‌నాథ్ ప్రశ్నించారు. 9 నెలల్లో రానున్న ఎన్నికల కోసం పార్టీ రెడీ అవుతున్నాయి, అధికారంలోకి రావడానికి ఏం చేయాలో, ఎలా ప్రజలను మెప్పించాలో మానేసి ఈ దూషణలేంటని నిలదీశారు. ఓ రాజకీయా పార్టీని స్థాపించి ప్రజల్లోకి వచ్చినప్పుడు అధికారంలోకి ఏం చేయబోతున్నారు, ఏ సందర్భంలో పార్టీ పెట్టారని చెప్పాలన్నారు. 2024లో అవకాశం ఇస్తే ఏ పనులు చేస్తారో చెప్పుకోవాలని సూచించారు. అవి మానేసి నిత్యం జగన్‌ను, ప్రభుత్వాన్ని నిందిస్తూ నోటికి వచ్చిన మాటలు మాట్లాడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్మాదిలా ప్రవరిస్తూ, హావభావాలను ప్రదర్శిస్తూ మాట్లాడిన మాటలను వైసీపీయే కాదు ప్రజలు కూడా ఖండిరచాలన్నారు. సహజంగా ఆయన మాటలు సైకో ఫ్యాన్స్‌కో నచ్చవచ్చని అన్నారు. నిజం లేకుండా కేవలం విమర్శిస్తే రాజకీయంగా ఉపయోగపడుతుందనే ఉద్దేశం మాట్లాడినట్టు కనిపిస్తోందన్నారు. చెప్పులు ఎత్తి చూపించడం పవన్‌కు అలవాటుగా మారిందని, ఇప్పుడు ఆయన మాట్లాడిన మాటలకు ప్రజలే చెప్పులు చూపిస్తారన్నారు. మాటలు సరిగా మాట్లాడకుంటే, పద్దతి మార్చుకుంటే, రాష్ట్ర ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చే ప్రమాదం కనిస్తోందన్నారు. ఏలూరులో చెప్పినవి కాగ్ లెక్కలో... చంద్రబాబు ఇచ్చిన కాగితపు లెక్కలో ఆవేశంలో చెప్పిన కాకిలెక్కలో ప్రజలు గమనిస్తున్నారని అభిప్రాయపడ్డారు. రిపోర్ట్ గురించి చెప్పినప్పుడు అది ఏ సంస్థ ఇచ్చిందో కూడా స్పష్టంగా వివరించాల న్నారు. ఏదో ఎన్‌సీబీ రిపోర్టు అన్నారని రాత్రంతా గూగుల్ చేసినా దొరకలేదని తెలిపారు. స్నేహితులను అడిగితే అది ఎన్సీబీ కాదు ఎన్‌సీఆర్‌బీ రిపోర్ట్ అని చెప్పారన్నారు. కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. జగన్‌ను ఇకపై గౌరవించడం లేదన్న పవన్ కళ్యాణ్... అసలు ఎప్పుడు గౌరవించారన అమర్ ప్రశ్నించారు. ఒక్క చంద్రబాబుకు తప్ప వేరే వారిని పవన్ గౌరవించరని విమర్శించారు. జగన్ రెడ్డి అన్నప్పుడు గౌరవించావా ఏక వచనంతో మాట్లాడిన సందర్భాలు మర్చిపోయావా? ఇలా మాట్లాడితే 2024లో ఏమైపోతావో తెలుసు కదా అంటూ వార్నింగ్ ఇచ్చారు. డిక్కీ బలిసిన కోడి చికెన్ షాపు ముందుకు వచ్చిన తొడకొట్టినట్టు అయిపోతావని హెచ్చరించారు. జగన్‌కు పవన్‌కు పోలిక ఏంటి, 2011లో పార్టీ పెట్టి ప్రజల కోసం పోరాటాలు చేసి 2019లో ఘనవిజయం సాధించారన్నారు. 2008 నుంచి ట్రై చేస్తున్నా ఒక్క సీటు గెలవలేని పరిస్థితి పవన్ది అని ఎద్దేవా చేశారు. సినిమాల్లో ఉన్న క్యారెక్టర్ ఆర్టిస్టులు, కమెడియన్‌లు ఎంపీలు, ఎమ్మెల్యేలు అయ్యారని, పవర్ స్టార్ అని చెప్పుకునే ఎందుకు కాలేక పోయారని ప్రశ్నించారు. హావభావాలు, నిలకడ తనం లేకపోవడం, మాటలు, ఆలోచనలు సిద్ధాంతాలు లేని పార్టీ వల్ల ఈ దుస్థితి అన్నారు. ఎప్పుడో అవసరం ఉన్నప్పుడు గుర్తుకు వచ్చే తల్లి, ఏదో ప్రజల్లో సెంటిమెంట్ పండిరచడానికి భార్యను అవసరం మేరకు తీసుకొచ్చి ఉపయోగించుకుంటావన్నారు. నీ తల్లినీ, భార్యను వైసీపీ ఎప్పుడైనా ప్లలెత్తు మాట అన్నాదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ నేతలు తన తల్లిని అగౌరవపరిచారని పవనే చెప్పారని గుర్తు చేశారు. ఓడిరచారని ప్రజలపై చూపించాల్సిన కోపం, నీ ఫ్యాన్స్ ఓట్లు జగన్‌కు పడుతున్నాయని బాధ పవన్‌లో కనిపిస్తోందన్నారు. హైదరాబాద్‌లో ఎంజాయ్ స్టార్, ఏపీలో గంజాయ్ స్టార్ అని కామెంట్స్ చేశారు. అక్కడ నుంచి తెచ్చుకోవడం ఇక్కడ వేయడం నోటుకు వచ్చింది మాట్లాడుతున్నారని విమర్శించారు. వాలంటీర్ వ్యవస్థ గురించి కేంద్రం, ప్రధాని ప్రశంసించిన సందర్భాలు ఉన్నాయని అమర్ గుర్తు చేశారు. అంతర్జాతీయ సంస్థలు ప్రస్తావించాయన్నారు. కోవిడ్ సందర్భంగా వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఉదాహరణగా నిలచిందన్నారు. అలాంటి వాలంటీర్లపై ఏ మాట్లాడుతున్నారని నిలదీశారు. పవన్ తనకు ఉన్న ఆలోచనలు వాలంటీర్లపై రుద్దితే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఆడపిల్లలు పవన్‌కే భయపడాలి అన్నారు. రోడ్డుపై కనిపిస్తే ఎక్కడ తాళి కట్టేస్తారో అని భయపడి తిరుగుతున్నారని ఆరోపించారు. ఏ ముహూర్తాన కల్యాణ్ అని పేరు పెట్టారో ఆ పేరును సార్థకం చేసుకున్నారని అన్నారు. వాలంటీర్‌లు అనే వాళ్లు ఆపద వస్తే కాపాడతారన్న ధైర్యంతో రాష్ట్ర ప్రజలు జీవిస్తున్నారని చెప్పుకొచ్చారు. పేదవాలకు కష్టం వస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిలా ఉన్నారు. ఒకవేళ అధికారంలో ఇస్తే వాలంటీర్ వ్యవస్థను రద్దు చేస్తామని ప్రకటించండి. గతంలో ప్రభుత్వం పని ఉంటే మండలానికి వెళ్లాల్సి వచ్చేది ఇప్పుడు ఇంటివద్దకే వచ్చి అధికారులు పూర్తి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. జనసేనాని అని ఫ్యాన్స్ అనుకుంటే తాను చంద్రబాబు సేనానీ అని చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీని తీసుకెళ్లి తెలుగుదేశంలో కలిపేయాలని సూచించారు. రెండు బ్యానర్‌లు కలిపేస్తే డబ్బులు రావని పవన్ ఫీలింగ్ అంటూ సెటైర్లు వేశారు. ఒక పార్టీ నాయకుడు సీఎంను కావాలనే తపనతో పని చేస్తాడని పవన్ మాత్రం టీడీపీ కోసం పార్టీని నడుపుతున్నారని అమర్ ఆక్షేపించారు. ఆ ప్యాకేజీ కోసమే పని చేస్తున్నారని అన్నారు. వెబ్‌సిరీస్‌లా వారాహీ పార్ట్ 1,2 ఏంటీ అని ప్రశ్నించారు. చంద్రబాబు ఇచ్చే ప్యాకేజీల కోసం ఆయన ఇచ్చిన స్క్రిప్టును మాట్లాడటం కోసం అందరినీ తిట్టడమేంటని నిలదీశారు. ఇవన్నీ మానేసి కనీసం నువ్వైనా గెలిచేందుకు ట్రై చెయ్ అని అమర్‌నాథ్ సలహా ఇచ్చారు.

తాండూరు, జూలై 10 (యదార్థవాది) తాండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి కుమారులు పట్నం రినీష్ రెడ్డి పిఎం ఆర్ ట్రస్టు ద్వారా గర్భవతులకు, బాలింతలకు, అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే వారికి, వారి సహాయకులకు భోజనం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎంఆర్ ట్రస్ట్ ద్వారా ప్రతిరోజు నిరంతరం మధ్యాహ్నం భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమళ్, బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ శోభారాణి, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రఘుపతిరావుకు ఆత్మీయ సన్మానం

ముస్తాబాద్, జూలై 10 (యదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన బొంపల్లి రఘుపతిరావు గత కొన్ని సంవత్సరాలుగా గూడెం గ్రామ పాల ఉత్పత్తిదారుల సేకరణ కేంద్రానికి అధ్యక్షునిగా వ్యవహరించారు. పాల కేంద్రానికి సంబంధించిన రైతులు రఘుపతిరావును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. దాదాపు 37 సంవత్సరాలుగా రఘుపతిరావు గూడెం పాల కేంద్రానికి ఎన్నో సేవలు అందించారని ఇప్పుడున్న తెలంగాణ గ్రామీణ బ్యాంకుకు సంబంధించిన స్థలం తీసుకొని బ్యాంకు,పాల కేంద్రాన్ని నిర్మించారు.ఎంతోమంది రైతులను ఉత్తేజపరిచి పాల రైతులుగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడైనటువంటి అదే శ్రీను మాట్లాడుతూ రఘుపతిరావు చేసిన సేవలు చాలా ఉత్తమమని, ఆయనలాగా నా వంతు కృషి చేస్తానని రైతుల మేలు కోరే విధంగా పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గూడెం పాల ఉత్పత్తి దారుల సేకరణ కేంద్రము నూతన అధ్యక్షుడు అదే శ్రీనివాస్, బొప్పమల్లయ్య,ప్రసాద్, రవీందర్,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చంద్ర శేఖర్,గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బట్టు తిరుపతి,అదే కిషన్,బొప్ప విష్ణు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాలు.. హరితహారంపై సమీక్ష

నారాయణపేట, జూలై 10 (యదార్థవాది): గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ భవనాలు నిర్మాణం, హరితహారం కార్యక్రమాలపై జెడ్పి సీఈఓ, డిఆర్డిఓ, డిపిఓ,ఎంపీడీవోలతోసమావేశంఏర్పాటు చేసి సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన గ్రామపంచాయతీ భవన నిర్మాణాల పనులు ఏ మేరకు పూర్తి అయ్యాయో తెలుసుకున్నారు. నిర్దేశించిన గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నర్సరీల వారీగా జిల్లా అదనపు కలెక్టర్ అధికారులతోవిచారించిమొక్కలవివరాలుతెలుసుకున్నారు. హరితహారం కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో,డిఆర్డిఓ,డిపిఓ,అన్నిమండలాలఎంపీడీవోలు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక తయారీ

పట్టించుకోని అధికార యంత్రాంగం

పెద్దపంజాణి, జూలై 10 (యదార్థవాది): చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలం ముదరంపల్లి గ్రామ సమీపంలో మట్టి నుంచి ఇసుక తయారుచేసి విక్రయించడం జోరందుకుంది కొందరు ఇదే పనిగా మట్టి నుంచి ఇసుకను తీసి ఎటువంటి అనుమతులు లేకుండా అమ్మకాలు జరుపుతున్నారు. ఈ చిత్రాన్ని అధికారులు చూసి ఉన్నట్లు వ్యవహరిస్తున్నారు రోడ్డు పక్కనే మట్టి నుంచి ఇసుకను తీసి అమ్మకాలు జరుపుతుంటే స్థానిక సచివాలయ సిబ్బంది కూడా అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడం అనేక అనుమానాలకు దారితీస్తుంది ఇందులో అధికారుల చేతివాటం ఏమైనా ఉందా అని ఆరోపణలు వస్తున్నాయి. మామూళ్ల మత్తులో అధికారులు అక్రమాలకు అనువుగా తయారవుతున్నారని విమర్శలు కూడా ఉన్నాయి. రాజకీయ పలుకుబడితో అక్రమాలు చేస్తుంటే ప్రజాస్వామ్యం ఎటువైపు వెళుతుందో అని పరోక్షంగా కొందరు విమర్శిస్తున్నారు.

తండాలో మా రాజ్యం అన్న గిరిజనుల కలను నిజం చేశారన్నారు. 95 గిరిజన గురుకులాలను ఏర్పాటు చేశామని, సేవాలాల్ జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనుల కోసం ఎన్నెన్నో కార్యక్రమాలు చేస్తుందన్నారు. ప్రజల బాధలను తీర్చిన ఘనత కెసిఆర్ దని, కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలకు ఆత్మబంధం, పెగుబంధం ఉంటుందన్నారు. ప్రముఖ సినీ నటుడు రజినికి తెలంగాణలో జరిగిన అభివృద్ధి అర్థమయింది కానీ, రాష్ట్రంలో ఉన్న కొంతమంది గజనీలకు అర్థం అవడం లేదని, కనిపిస్తలేదని ఎద్దేవా చేసారు.ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తూ, కష్టపడ్డ పోడు భూముల లబ్ధిదారులకు పోడుపట్టాలను తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ప్రజల బాధలను తీర్చుతున్న ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలని కోరారు. అందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ భూములు సాగు చేస్తున్నా హక్కులు లేక బాధపడ్డ పోడు లబ్ధిదారులకు భూమి మీద హక్కు కల్పించిన ఘనత సీఎందని, ఎవరు చేయని పని సీఎం చేశారని అన్నారు. జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు మాట్లాడుతూ గిరిజనుల ఎన్నో ఏళ్ల పోరాట ఫలితం తెలంగాణ ప్రభుత్వం తో తీరిందన్నారు. పోడు భూములు పొందిన లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందించి ధైర్యంగా వ్యవసాయం చేసుకునే అవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పించిందన్నారు. తరతరాలుగా భూమి సేద్యం చేసుకుంటున్న వారికి అటవీ హక్కుల చట్టం కిందజిల్లాలో1127మందికిపోడుభూములపట్టాలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి, సేవాలాల్ మహారాజ్ అమ్మవారి చిత్రపటాలకు పుష్పాలంకరణ చేసి పూజలు నిర్వహించారు.గిరిజనలబ్ధిదారులుఅనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, జిల్లా కలెక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణకుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్, డీసీ ఎంఎస్ చైర్మన్ శివకుమార్, రాష్ట్ర ఆర్థిక సంఘం అధ్యక్షుడు వి.భూపాల్ రెడ్డి, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ తన్వీర్, డిసిసిబి వైస్ చైర్మన్ మాణిక్యం, జిల్లా అధికారులు, గిరిజన సంక్షేమ అధికారి ఫిరంగి సర్పంచులు ఎంపీటీసీలు తదిత రులు పాల్గొన్నారు.

గుడికి వెళ్లే దారిని అమ్మేశారు

మానవహక్కుల సంస్థను ఆశ్రయించిన గ్రామస్తులు

గంగవరం, జూలై 10 (యదార్థవాది): గంగవరం మండలం కల్లు పల్లి పంచాయతీకి చేరిన మల్లేరు గ్రామం దళితులు నిర్మించుకున్న గంగమ్మ గుడి దారిని ఇతర కులస్తులు అమ్మేశారని దాన్ని కాపాడాలని సోమవారం జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గ్రామస్తులు గంగవరం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం మాట్లాడుతూ గ్రామనత్తంలో గత ప్రభుత్వాలు దళితులకు ఇండ్లు నిర్మించి ఇచ్చారని అప్పట్లో దేవాలయానికి, దారి కోసం కొంత స్థలాన్ని కేటాయించి గుడి నిర్మించుకొని పూజలు నిర్వహించే వారిని తెలిపారు. ఈ మధ్యకాలంలో ఆ గ్రామానికి చెందిన ఇతర కులస్తులు గ్రామనత్తం స్థలాన్ని, గుడికి వెళ్లే దారిని కలిపి దళితులకే అమ్మేశారని ఆరోపించారు. ప్రస్తుతం ఆ స్థలం తీసుకున్నవారు ఇల్లు నిర్మాణాలు చేపడుతుంటే గుడికి వెళ్లడానికి ఇబ్బందులుగా ఉందని ఆ స్థలాన్ని కాపాడాలని ఇంతకు మునిపే రెవెన్యూ అధికారులకు అర్జీ ఇచ్చారన్నారు. ఈ విషయంపై తహసిల్దార్ అమర్నాథ్ స్పందిస్తూ వీఆర్వో ద్వారా పనులు ఆపాలని ఆదేశించిన ఇల్లు నిర్మాణదారులు ఆపలేదని తెలిపారు. రెవిన్యూ అధికారులు స్పందించి ఎస్సీ కాలనీకి సంబంధించిన స్థలాన్ని సర్వే చేసి హద్దులు చూపించాలని కోరారు. తహసిల్దార్ కార్యాలయంలో లేకపోవడంతో డిప్యూటీ తాసిల్దార్ సహనాకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్థసారథి, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, భూదేవి, ఆనంద్, మంగమ్మ, శాంతి కుమారి హరీష్ అన్నపూర్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

విశాఖలో జగనన్న సురక్ష

జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, జూల్మె 10 (యదార్థవాది) జివిఎంసి మూడవ జోన్ 25వ వార్డులో సోమవారం 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. జివిఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఆ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజుతో పాటు జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ హాజరయ్యారు. వార్డులోని 1086134 నంబర్ సచివాలయం పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించగా భారీ స్పందన లభించింది. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అర్హులందరికీ పథకాలు అందాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అందులో 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు, గృహ సారుదులు 25వ వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను ఎంపిక చేసి సుమారు 1500 మందిని ఎంపిక చేయడం జరిగిందని, ప్రస్తుతం 1250 మందికి సర్టిఫికెట్లను నేడు పంపిణీ చేస్తున్నామని మిగిలినవి రెండు, మూడు రోజుల్లో లబ్ధిదారులకు అందిస్తామన్నారు. అనంతరం ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త మాట్లాడుతూ నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజల కష్టాలు ఎరిగి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి సంక్షేమ కార్యక్రమము నూరు శాతం అమలు చేశారని పేర్కొన్నారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు ఎవరికైనా అందనట్లయితే సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే వాలంటీర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి వివిధ పత్రాలకు సంబంధించి వివరాలు సేకరించి సర్టిఫికెట్లను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వై.విజయలక్ష్మి, డీపీవో చక్రవర్తి, డీటీ త్రినాథ్, ఆర్ఐ ఇబ్రహీం, ఏఈ శ్రీరామమూర్తి, ఏపీడీవో దుర్గాప్రసాద్, వివిధ విభాగాల అధికారులు సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

వృద్ధ మహిళలే లక్ష్యంగా దొంగతనాలు

మహిళా నిందుతురాలు అరెస్ట్

సిఐ ఉపేందర్ ఎస్ఐ వెంకటేశ్వర్లు

ముస్తాబాద్, జూలై 10 (యదార్థవాది): వృద్ధ మహిళలే లక్ష్యంగా వారి ఆలోచన విధానాలను పక్కదోవ పట్టిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న మహిళ అరెస్ట్,రెండు కేసులలో 38.06 గ్రాముల బంగారం,8 తులాల వెండి స్వాధీనం చేసుకున్నట్టు ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను సిఐ ఉపేందర్ వెల్లడించారు. వరుస నగల దొంగతనాల కేసులో ముస్తాబాద్ ఎస్.ఐ వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో దర్యాప్తు చేపట్టి నమ్మదగిన సమాచారం మేరకు సీసీ కెమెరాలు ఆధారంగా ముస్తాబాద్ బస్ స్టాండ్ వద్ద సోమవారం గంభీరావుపేట గ్రామానికి చెందిన పాటి సునీత అనునామె అనుమానాస్పదంగా కనిపించడంతో అరెస్ట్ చేసి విచారించగా తను గంభీరావుపేట గ్రామ నివాసినని ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని వృద్ధ మహిళల వద్ద నుండి సులువుగా దొంగతనాలు చేయవచ్చు అనుకోని ఒంటరిగా ఉన్న వృద్ధుల వద్దకు వెళ్లి వారికి మాయ మాటలు చెప్పి తన వెంట తెచ్చుకున్న కల్లును తాగించి వారు మైకంలో పడుకున్నాక వారి మేడలలోని బంగారు ఆభరణాలను దొంగతనం చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు సీఐ ఉపేందర్ తెలిపారు. నామాపూర్ గ్రామానికి చెందిన జంగిటి బాలవ్వ వద్దకు వెళ్లి ఆమెకు కళ్ళు తాగించి ఆమె మేడలో నుండి బంగారు గుండ్లు, పడిగెలు,వెండి గాజులు, ఆ తర్వాత పోతుల్ గ్రామానికి చెందిన మర్రిపల్లి నర్సవ్వ భర్త నాగ మల్లయ్య, ఫించన్ పైసల కోసమని ముస్తాబాద్ బ్యాంక్ కి రాగా ఆమెకు మాయమాటలు చెప్పి ఆమెకు కళ్ళు తాగించి ఆమెను చేపల మార్కెట్ కు తీసుకువెళ్ళి పడుకోబెట్టి బంగారు చైన్ ను ఆమె మేడలో నుండి సునీత ఎత్తుకెళ్ళినట్లు తెలిందని తెలిపారు. ఈ రెండు కేసులలో సునీతను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సి.ఐ ఉపేందర్ వెల్లడించారు.ఈ రెండు కేసులను చేదించిన ఎస్సై వెంకటేశ్వర్లు కీలక పాత్ర పోషించిన చంద్రశేఖర్, రాజశేఖర్, శ్రీనివాస్,కుమార్, దామోదర్,వెంకటేష్‌లను సి.ఐ అభినందించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనుమానస్పద వ్యక్తుల మీద పోలీస్ వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నేరాల నియంత్రణలో,నేరస్తులకు శిక్షలు పడటంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని ప్రతి ఒక్కరు గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని సి.ఐ కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐవెంకటేశ్వర్లు, సిబ్బంది, చంద్రశేఖర్,రాజశేఖర్, శ్రీనివాస్,హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పోలీసుల ముఠా అరెస్టు డి ఎస్పి రవీందర్ రెడ్డి

సంగారెడ్డి, జూలై 10 (యదార్థవాది): రహాదారులపై పోలీసుల మంటు బెదిరింపులకు పాల్పడుతున్న నకిలీ దొంగల ముఠా అరెస్టు చేసిన పేట పోలీసులు. కేసుకు తగిన వివరాలు డి ఎస్పి రవీందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు . రంజోల్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ అతని స్నేహితుడు మాణిక్యం కలిసి హైదరబాద్ నుంచి తన స్వగ్రామంకు యాక్టివ టూ వీలర్ పై అర్ధరాత్రి సమయంలో ఏపీ 23 ఎజే 8735 రహదారి వెల్లుతున్నారు. సదాశివపేట మండల పరిధిలోని ఎం అర్ఎఫ్ పరిశ్రమ వద్దకు రాగానే గుర్తు తెలియని వ్యక్తులు తమ యాక్టివవాహనంను అడ్డగించారు. పోలీసుల మంటు బెదిరించారు. పెద్దసారు రమ్మన్నారంటు బెదిరింపు లకు పాల్పడ్డారు. పక్కనే ఉన్నా పాన్ షాప్ తెరిచి లేదా అడుగుతు బెదిరించారు. పోలీసుల మాట వినరారా అట్టు వారిపే లాటి జుల్పించారు. పిడి గుద్దులు గుద్దారు. వరి వద్ద రెండు వేల నగదు వివో పోన్ దొంగలించారు. అనంతరం వారు తెచ్చుకున్న కారు ఏపి 11ఏసి 6662 లో వెళ్ళారు. బాదితుల పిర్యాదు మేరకు పేట పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నేరస్తులు మహమ్మద్ ఖలీం పాషా, పెడ్డగొల్ల వినొథ్ కుమార్, సయ్యేద్ ఇమ్రాన్, అబ్దుల్ జకీర్ సిద్ధపూర్ కాలనీలో అలిమ భేగం ఇంట్లో మధ్య రాత్రి దొంగతనం పాల్పడ్డారు. ఇంటి తాళం పగులగొట్టి 1.5 తులాల బంగారం 55 వేల నగదు చోరీ చేశారు. తొమ్మిదవ తేదీన భాదితురాలు ఆలిమ బేగం పిర్యాదు చేశారు.ఈ రెండు చోరీ కేసుల్లో వీరు నేరస్తులుగా ఉన్నారు. నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నమని తెలిపారు.24 గంటల్లో కేసు చేదించిన పోలీసులకు రివార్డులు ఎస్పి ద్వార అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి ఐ నవిన్ కుమార్ ఎస్ ఐ సుదర్షన్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు లయన్స్ క్లబ్ చేయూత

అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్

తిరుపతి, జూలై 10 (యదార్థవాది): మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు పారితోషకాన్ని అందజేశారు. సోమవారం పదోతరగతి అత్యుత్తమ మార్కులు పొందిన 20 మంది పేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ అనీష్ రాయల్ విచ్చేసారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి సెవెన్ హిల్స్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి సెవెన్ హిల్స్ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు అందులోభాగంగా పెదవిద్యార్థులను ప్రోత్సాహాన్ని ఇచ్చేందుకు నగదు మరియు మెమంటో తో సత్కరించామని తెలిపారు. తరువాత లయన్స్ క్లబ్ కార్యదర్శి జగన్నాధం మాట్లాడుతూ పదోతరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ద్వారా ఆదుకోవడం ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆదర్శంగా ఉంటుందని పేద విద్యార్థుకు ప్రోత్సాహం బహుమతులు ఇవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అనీష్ రాయల్, స్కూల్ ఫైర్మెన్ రాజేంద్ర, లక్ష్మయ్య లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, కార్యదర్శి జగన్నాధం,కోశాధికారి బెల్లంకొండ సురేష్, బాసికర్ల రఘు, రామారావు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నిజామాబాద్ జులై 10 (యదార్థవాది): బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం పచ్చల నడుకుడా గ్రామానికి చెందిన జి.రూప కడుపునొప్పి సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్నది. ఈ విషయం స్థానిక ప్రజా ప్రతినిధులు ద్వారా మంత్రి దృష్టికి తీసుకురాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కోసం లక్ష రూపాయల ఎల్వోసి మంజూరు చేయించి, ఎల్ఓసి కాపీని కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు. నిరుపేదలమైన మాకు మెరుగైన వైద్య చికిత్స కోసం లక్ష రూపాయల ఎల్ ఓ సి మంత్రి మంజూరు చేశారని, ప్రశాంత్ రెడ్డి మేలు మర్చి పోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేసారు.

నేడు విద్యుత్తు సమస్యల పరిష్కార వేదిక

రాజేంద్రనగర్, జూలై 10 (యదార్థవాది): విద్యుత్ సమస్యల పరిష్కారానికి కంజుమర్ గ్రీవెన్సెస్ సమావేశంలో తమ ఫిర్యాదులను తెల్ల కాగితముపై వ్రాసి వ్యక్తిగతంగా ఇబ్రహీంబాద్ సబ్ డివిజన్ నందు సమర్పించవచ్చునని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ ఆపరేషన్ ఇబ్రహీంబాద్ సబ్ డివిజనల్ అధికారి అన్నారు. ఈ సమావేదానికి సిజిఆర్ ఎఫ్ చైర్పర్సన్ మెంబర్ టెక్నికల్ మెంబర్ ఫైనాన్స్ మెంబర్ కంజూమర్ ఎఫైర్స్ హాజరు అవుతున్నారని వివరించారు. కావున వినియోగదారులు వారి దీర్ఘ కాలిక విద్యుత్ సమస్యలతో పాటు బిల్లులో హెచ్చు తగులు విషయంపై కూడ పిర్యాదు చేసి తగు పరిష్కారం పొందగలరని ఈ అవకాశమును విద్యుత్ వినియోగదారులు అందరు వినియోగించుకోవాల్సిందిగా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎలక్ట్రిక ఆపరేషన్, ఇబ్రహీం బాగ్ సబ్ డివిజన్ టి.యస్.యస్. పి. డి.సి.ఎ.ల్ వారు కోరారు.

కాలనీల సమస్యలపై కలసి పోరాడుదాం

సీతారాం ధూళిపాళ

రాజేంద్రనగర్, జూలై 10 (యదార్థవాది) గండిపేట్ మండలంలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మణికొండ మున్సిపల్ ప్రాంతంలోని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెల్లాపుర్ నైబర్ హుడ్ అసోసియేషన్ గండిపెట్ వెల్ఫేర్ ఆఫ్ సంఘాల సహకారంతో మణికొండలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ గండిపెట్ మండలంలోని అన్ని కాలనీలో నెలకొన్న ప్రతి సమస్యపై కలిసికట్టుగా ఉండి పోరాటం చేస్తేనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి వచ్చి సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

డోర్నకల్ గడ్డపై కాంగ్రెస్ జెండా

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డిఎస్ జగదీష్

డోర్నకల్, జూలై 10(యదార్థవాది): పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చే శాసనసభ పార్లమెంట్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డిఎస్ జగదీష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ల ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న విధానాన్ని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా వర్గ విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేద్దాం, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి మార్పులు చేయలేదని వర్కింగ్ ప్రెసిడెంట్ గా మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారని ఎలాంటి అపోహలు చెందకూడదని, రేవంత్ రెడ్డి నాయకత్వం రాష్ట్రంలో ఒక్కటే ఎజెండా ఉంటుందని, డోర్నకల్ నియోజకవర్గంలో మాలోతు నెహ్రూ నాయక్, జాటోత్ రామచంద్రు నాయక్ ల కు ఎవరికి కాంగ్రెస్ పార్టీ టికెట్ వచ్చిన కలిసి పనిచేసి మండలం నుండి పదివేల మెజార్టీ తీసుకొద్దామని మనలో మనకి మాటలు మాట్లాడుకోవడం వలన అవతలి పార్టీ వారికి అలుసుగా ఉంటుంది. కాబట్టి ఒకే జెండా ఒకే కాంగ్రెస్ గా ఎలాంటి భేదాలు లేకుండా పనిచేద్దామని మండలంలో మంచి మెజార్టీ తీసుకొద్దామని జగదీష్ అన్నారు.

తాగునీటి కోసం తప్పని తిప్పలు

పెబ్బేరు, జూలై 10 (యదార్థవాది): తాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని రంగాపురం గ్రామ ప్రజలు వాపోతున్నారు. మండల పరిధిలో రంగాపురం గ్రామంలో మూడు రోజులుగా త్రాగునీటి కోసం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గ్రామపంచాయతీ ట్యాంక్ నుంచి సరిపడే నీరు అందడం లేదు.మిషన్ భగీరథ వాటర్ కూడా రావడం లేదు. పంచాయతీ అధికారులు పట్టి పట్టినట్లు ఉన్నారని త్రాగునీటి కోసం బిందెలు తీసుకొని వ్యవసాయ పొలాల్లోకి పోయి నీటిని తీసుకొచ్చే పరిస్థితి నెలకొంది. అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు నీటి సమస్యని పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి నీళ్లు సరఫరా చేసేలా చూడాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

గంభీరావుపేట తహసిల్దార్ కార్యాలయం

గంభీరావుపేట, జూలై 10 (యదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిత్యం వచ్చే ప్రజలకు మూత్రశాలలు, మరుగు దొడ్లు లేక మహిళలు, పురుషులు తీవ్ర అవస్థ లు పడుతున్నారు. ప్రతిరోజు తహసిల్దార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వందల సంఖ్యలో ప్రజలు వస్తూపోతూ ఉంటారు. తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల సంఖ్య విపరితంగా పెరిగి, ప్రభుత్వానికి ఆదాయం వస్తున్న మరుగుదొడ్లు నిర్మించకపోవడం గమనార్హం. ఏడు సంవత్సరాల క్రితం నూతన తాసిల్దార్ కార్యాలయం నిర్మించి నప్పటికీ, మరుగుదొడ్లు నిర్మించకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ పనుల మీద తాహసిల్దార్ కార్యాలయానికివచ్చే ప్రజలకు తిప్పలు తప్పడం లేదు.గతంలో అఖిలపక్షం నాయకులు మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని పలుమార్లు వినతి పత్రం ఇచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం ఇంతవరకు స్పందించడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి తాహసిల్దార్ కార్యాలయ ఆవరణలో మూత్రశాలలు, మరుగుదొడ్లు వెంటనే నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

తహసిల్దార్ కార్యాల ఆవరణలో మూత్రశాలలు మరుగుదొడ్లు నిర్మించాలని గతంలో వినతి పత్రం ఇచ్చిన అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించక పోవడం శోచనీయం. ప్రతిరోజు కార్యాలయానికి సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ ల కోసం మహిళలు పురుషులు వృద్ధులు చాలామంది వస్తుంటారు. వారి దృష్టిలో ఉంచుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు, వెంటనే మూత్రశాలలో మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు.

– మల్యాల రాజావీర్,
సింగల్ విండో డైరెక్టర్ గంభీరావుపేట

తహసిల్దార్ కార్యాలయంలో అత్యవసరానికి తీవ్ర అవస్థలు ప్రజలు పడుతున్నారు. మండలం నుంచి ఎన్నో పనులపై ప్రజలు తాహసిల్దార్ కార్యాలయానికి వస్తుంటారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే వేచి ఉంటారు. కాబట్టి వారిని దృష్టిలో ఉంచుకొని వెంటనే మూత్రశాలలు మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.

– మారవేణి కృష్ణమూర్తి యాదవ్,
ముస్తఫా నగర్

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

కుత్బుల్లాపూర్, జూలై 10(యదార్థవాది): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ సూరారం గ్రామ వాసులు బి.ఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కె.నిఖిల్ రెడ్డి కేంద్ర రాష్ట్ర వైఫల్యాల పై నిరంతరం పోరాటం చేస్తున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై సూరారం గ్రామ వాసులు నిఖిల్ రెడ్డి బాబన్ సజ్జు భాయ్ విక్రాంత్ సంతోష్ సందీప్ రాజు కిరణ్ రాజశ్రీ వారి మిత్ర బృందంతో సోమవారం టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో అద్దంకి దయాకర్ మాట్లాడుతూ కెసిఆర్ తెచ్చిన పథకాలు అమలు చేయలేదని అసంతృప్తితో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రైవేట్ కంపెనీల్లో తెలంగాణ యువతకు 75 శాతం రిజర్వేషన్ కల్పనఅని తెలిపారు మరియు కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల సాయం అద బిడ్డలకు 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పారు రానున్న అసెంబ్లీ ఎన్నికలల్లో కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయడం కాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్ అవిజె జేమ్స్ బేకు శ్రీనివాస్ ఐలయ్య సిద్ధనోళ్ళ బాలయ్య సంతోష్ జెన్సి పల్ జాకీర్ పషా గణేష్ పెరిక శివ శ్రీధర్ రెడ్డి అంజాద్ అమృతయ్య సల్మాన్ రాజ్ నర్సింహా రెడ్డి రాంచందర్ గురువా రెడ్డి నాగరాజు వసంత్ మహిళ కాంగ్రెస్ నాయకులు యాదమ్మ కౌసల్య లలిత కమల సరితా విజయలక్ష్మి నాగ భవాని తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు పాటించాలి

వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నిఖిల్

వికారాబాద్, జూలై 10 (యదార్థవాది): గర్భం దాల్చిన నాటి నుండి గర్భిణీ స్త్రీలు డాక్టర్లను సంప్రదించాలని, డాక్టర్ల సూచనల ప్రకారం క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించు కోవాలని డాక్టర్ నిఖిల్ వెల్లడించారు. వికారాబాద్ మండల పరిధిలోని రామయ్య గూడా గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నిఖిల్ ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ లో భాగంగా 15 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మాత్రలు ఔషధాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ఆధ్వర్యంలో అనారోగ్య సమస్యలు ఉన్నవారికి నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.ప్రతి శుక్రవారం సోమవారం గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు డాక్టర్ల సూచనల ప్రకారం క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుని, డాక్టర్లు సూచించిన మాత్రలు సమయాను సారంగా తీసుకోవా లన్నారు. ప్రతిరోజు కొంత సమయం సాధారణ వ్యాయామం, యోగ చేయడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రిషన్ కిట్ లోని పోషకాహారంతో పాటు అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న పోషక విలువలు కలిగిన ఒక పూట సంపూర్ణ భోజనాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేయించు కోవాలని సూచించారు. తద్వారా తల్లి శిశువు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. అందరూ ఆరోగ్య నియమావళి పాటించి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

మీర్పేట్ సమగ్రాభివృద్ధిపై దృష్టి

తొమ్మిది 10వ డివిజన్లకు 10కోట్ల నిధులు: మంత్రి సబిత

బాలాపూర్, జూలై 31 (యదార్థవాది): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సమగ్రాభివృద్ధే ప్రధాన దృష్టి కేంద్రీకరించామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం 9, 10 డివిజన్లలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు చేశారు. ఈ 10వార్డు కార్పొరేటర్ ముద్ద పవన్ కాలనీ వాసులతో ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ తనను ఎన్నుకున్న నియోజకవర్గం ప్రజలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి పనిచేయాలని నిర్ణయించుకోగా ముఖ్యమంత్రి మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కొరకు ఎన్ని నిధులైన ఇస్తానని హామీఇచ్చారని దాని ఫలితమే ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో వరద ముప్పు ఎక్కువ ఉండేదని, 23కోట్ల నిధులతో దానిని పరిష్కరించు కున్నామని అన్నారు. ముఖ్యంగా నందీహిల్స్, విజ్ఞాన్ పురిలకు కార్పొరేషన్ నుండి అత్యధిక నిధులు కేటాయించి డ్రైనేజ్, రోడ్లు, విద్యుత్ సమస్య తీర్చారని అన్నారు. మంచినీటి కోసం నందుదీహిల్స్ లోనే ఒక రిజర్వాయర్ నిర్మాణంలో ఉందని, అది పూర్తికాగానే మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. కార్పొరేటర్ ముద్ద పవన్ అభ్యర్థన మేరకు 10కోట్ల నిధులు ఇస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గ దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, అధికారులు కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు, జూలై10 (యదార్థవాది): గ్రామ పంచాయితీ కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పెబ్బేరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో కార్మికులు నిరవధిక సమ్మెకు పూనుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ జీపీ కార్మికులకు తాత్కాలికంగా రూ.19వేలు వేతనంగా చెల్లించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,2011 జనాభా ప్రాతి పదికన కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీరస్వామి నాయుడు సురేందర్ గౌడ్ నరేందర్, రాములు, జహంగీర్, హేమంత్ రెడ్డి,తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఆత్మీయ పలకరింపుల ఆలింగనం విజ్ఞానాన్ని పంచిన గురువులకు ఘన సత్కారం

ఉప్పల్, జూలై 10 (యదార్థవాది): ఉప్పల్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 2004-2005 పదోవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థి దశలోని ఆనాటి జ్ఞాపకాలను తలుచుకొని ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో సందడి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఉపాధ్యాయ గురువులకు శాలువాతో సత్కరించి పూలే బొకే అందజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ సుమారు రెండు దశాబ్దాల తర్వాత విద్యార్థులందరూ ఒకచోట కలుసుకోవడం చాలాసంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులందరికీ మా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. విద్యార్థులు మాట్లాడుతూ స్కూల్ అభివృద్ధికై తమ వంతు కృషి చేస్తామని అన్నారు. అనంతరం భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు, ప్రభాకర్ రెడ్డి, వసంత లక్ష్మి, సంధ్యరాణి, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యోగాతో పాటు.. ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి

ఫ్యాక్టరీస్ ఆప్ డైరెక్టర్ బి.రాజగోపాల్ రావు

పటాన్ చెరు, జూలై 10 (యదార్థవాది): నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరు తమ దినచర్యలో యోగాతో పాటు సరైన ఆహారపు అలవాట్లను అలవర్చు కోవాలని ఫ్యాక్టరీస్ ఆఫ్ డైరెక్టర్ బి.రాజగోపాల్ రావు పేర్కొన్నారు. జాతీయ వృత్తి ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం బీరంగూడలోని షిరిడి సాయి కాలనీలో ఏర్పాటు చేసిన క్రివెంటివ్ మెగా హెల్త్ చెకప్ క్యాంప్ లో ఎంఎస్ఎన్ పరిశ్రమ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా మెగా క్యాంపుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గోపాలరావు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే తమ దినచర్య అలవాట్లను మార్చుకోవాలని సూచించారు. బయట తినే ఆహారం హైజెనిక్ గా ఉండదని ఇంట్లో వండిన మంచి ఆహారాన్ని భుజించే అలవాటు పెద్దలు అలవాటు చేసుకోవడంతో పాటు తమ పిల్లలకు నేర్పాలన్నారు. ఎపిఐ తయారీ హెడ్ ఎన్ఎన్ వి సుబ్బారావు మాట్లాడుతూ ఎంఎస్ఎన్ కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఆరోగ్యంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ హెచ్ఆర్ హెడ్ పద్మనాభన్,కెఎల్ఎన్ మూర్తి,డాక్టర్ వంశీ కృష్ణన్,డాక్టర్లు,ఎంఎస్ఎన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడులకు నిరసన

పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ర్యాలీ

ఖమ్మం, జూలై 10 (యదార్థవాది): రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు, మారణకాండను నిరసిస్తూ ఖమ్మం పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని సెయింట్ మేరీ పాఠశాల గ్రౌండ్స్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బోనకల్ క్రాస్ రోడ్, జమ్మిబండ రోడ్‌మీదుగాధర్నాచౌక్‌కుచేరుకుంది.ఈ సందర్భంగా పలువురు మణిపూర్ మారణకాండను నిరసిస్తూ ప్లకార్డులు చేతబూని ప్రదర్శనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ వేముల సత్యం మాట్లాడుతూమణిపూర్‌రాష్ట్రంలోక్రైస్తవులపైజరుగుతున్న మారణకాండ ఆపాలని, చర్చిలను కూల్చివేయడం నిలిపివేయాలని, శాంతిభద్రతలు కాపాడేందుకుప్రధాని,హెరాంమంత్రిసహామణిపూర్‌రాష్ట్ర ముఖ్యమంత్రి, అధికారులు అంతా సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ వేముల సత్యం, పాస్టర్ సిహెచ్ డేనియల్, పాస్టర్ జె.రాధాకృష్ణ, ప్రెసిడెంటు ఎన్.శామ్యూల్, సెక్రటరీ వేణు మోసెస్, వైస్ ప్రెసిడెంటు యోసెప్, కోశాధికారి జకరయ్య, సంయుక్త కార్యదర్శి ఎం.రాజు, పాస్టర్ జి.బాలస్వామి, పాస్టర్ జార్జ్ ముల్లర్, పాస్టర్ ఇర్మియా, పాస్టర్ కొమ్ము బాబూరావు, బిషప్ ఇస్సాక్ పాల్, పాస్టర్ తిమోతి రామారావు, పాస్టర్ గిరీష్, పాస్టర్ కె.దేవరాజ్, పాస్టర్ సిహెచ్. రమేష్, తదితరులు పాల్గొన్నారు. దాదాపు 500 మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

వలిగొండ జూలై 10 (యదార్థవాది) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.పహిల్వాన్ పురం గ్రామం మీదుగా వెళుతున్న కాలేశ్వరం ప్రాజెక్టు కాల్వకు తూమును ఏర్పాటు చేసి బునాదిగాని కాలువను మినీ రిజర్వాయర్ చేసి గోదావరి జలాలతో నింపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు . ఇహంగీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం ఖర్చు లేకుండా కాళేశ్వరం కాలువకింది నుండి స్వరంగ మార్గం ద్వారా వెళుతున్న బునాది గాని కాలువకు తూమును ఏర్పాటు చేసి గోదావరి జలాలతో బునాది గాని కాలువను నింపాలని బునాది గాని కాలువను మినీ రిజర్వాయర్ గా మార్చడం ద్వారా వలిగొండ మండలం తో పాటు ఆత్మకూరు, మోత్కూరు,గుండాల,అడ్డ గూడూరు మండలాల వరకు రైతాంగానికి ప్రజలకు సాగు తాగునీరు అందడానికి అవకాశం ఉందని ప్రభుత్వం వెంటనే కాలేశ్వరం కాలువకు తూములను ఏర్పాటు చేసి బునాది ద్వారా నాతాల్లగూడెం,మిర్యాల్ గూడెం గ్రామాల మీదుగా వలిగొండ చెరువులోకి నీరును చేర్చి వలిగొండ చెరువును రిజర్వాయర్ గా మార్చి ఈ చెరువు ద్వారా దుప్పెల్లి వరకు సాగునీరు స్వచ్ఛమైన గోదావరి జిల్లాలను అందించడానికి అవకాశం ఉందని దీనికి ప్రభుత్వం ఎలాంటి ఖర్చు చేయాల్సిన అవసరం లేదని కేవలం తూములను ఏర్పాటు చేయడం వల్ల రైతన్నలకి సాగునీరు అందే అవకాశం ఉందని దీని ద్వారా మూసి కాలుష్యాన్ని అరికట్టవచ్చని ప్రభుత్వం వెంటనే దీనికి తగిన కార్యాచరణ నిర్వహించాలని డిమాండ్ చేశారు .మూసి మురికి నీటితో ఇక్కడి ప్రజలు తీవ్ర మైన ఇబ్బందులు పడుతున్నారని అనేక సానిక మూడు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు దీనిపై దృష్టి సారించి తూములను ఏర్పాటు చేసే చర్యలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి సిర్నంగి స్వామి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గద్దం వెంకటేష్ సిపిఎం మండల కార్యదర్శి వర్ధ సభ్యులు చీర్య శ్రీశైలం రెడ్డి సిపిఎం మండల కమిటీ సభ్యులు నాకిటి వెంకటరెడ్డి సిపిఎం నాయకులు దొడ్డి బిక్షపతి రేపాక ముత్యాలు దండం నర్సిరెడ్డి బందారపు ధనంజయ పట్టిపల్లి చంద్రయ్య ఎలిమినేటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖని (యదార్థవాది): సూపర్ బజార్ లలో జరుగుతున్న అవకతవకలపై సోమవారం కొత్తగూడెంలో సూపర్ బజార్ ఎం.డి. కి సింగరేణి సూపర్ బజార్స్ ఉపాధ్యక్షులు వంగ వెంకట్, డైరెక్టర్ మడ్డి ఎల్లా గౌడ్ లు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులు బయటి మార్కెట్ లో కంటే తక్కువ ధరకు సరుకులు పొందాలనే ఉద్దేశంతో సింగరేణిలో నడుస్తున్న సెంట్రల్ కో ఆపరేటివ్ సొసైటిని సూపర్ బజార్లు గా మార్చారని,గత కొంత కాలంగా నిత్యావసర వస్తువులు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు కార్మికులకు అందించడంలో సూపర్ బజార్లు విఫలమౌతున్నాయని ఆరోపించారు.సూపర్ బజార్ లో నిత్యావసర వస్తువులు అందుబాటులో లేక కార్మికులు బయటి మార్కెట్ ను ఆశ్రయిస్తున్నారని,సూపర్ బజార్ల మీద అధికార్ల, డివిజనల్ -మేనేజర్ల నిత్య పర్యవేక్షణ కొరవడడంతో సిబ్బంది తమ ఇష్టారీతిన వస్తువులను బయటికి అమ్ముకుంటున్నారని, కౌంటర్లలో ఉన్న నగదును అక్రమంగా వాడుకుంటున్నారని ఆరోపించారు.వివిధ ఏరియాలలో గల సూపర్ బజార్లలో రూ. 80 లక్షల అవినీతి అక్రమాలు జరిగినట్లుగా ఆడిట్ రిపోర్టులు వెళ్ళడించాయని,కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని చెప్పే సింగరేణికి సూపర్ బజార్ల అవినీతి అక్రమాలు తలొంపుగా మారాయని తెలిపారు. ఇకనైన సూపర్ బజార్ల మీద దృష్టి సారించి కార్మికులకు సూపర్ బజార్ ల ద్వారా నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకావాలని వినతి పత్రం ద్వారా కోరారు.

ఉప్పల్ లో మీకోసం మీ ఎమ్మెల్యే

నమస్తే ఉప్పల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి జన నీరాజనం

చిలుకానగర్ జూలై 10 (యదార్థవాది) ఉప్పల్ నమస్తే పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం చిలుకా నగర్ డివిజన్ చిలుకానగర్ తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తా నుండి న్యూరామ్ నగర్, కుమ్మరి కుంట , ఆదర్శనగర్ ఆనంద్ నగర్ వెంకటేశ్వర కాలనీల ప్రాంతాలలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి స్థానిక బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటూ ఇంటి ఇంటికి తిరుగుతూ సమస్యలు, వారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. సోమవారం పాదయాత్రలో ముఖ్యంగా కుమ్మరి కుంట లోనే లోతట్టు ప్రాంతాలలో రోడ్లపై నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను ఆధునిక పరిచి అవసరమైనటువంటి రోడ్లు వేయాలని, త్రాగునీరు సమస్య, కలుషిత నీరు, ఎత్తయిన ప్రదేశాలలో త్రాగునీటి లోప్రెజర్ సమస్య, వంగిపోయిన విద్యుత్ స్తంభాల ఆధునీకరణ, వీధి దీపాల ఏర్పాటు, మురికి కాలువ నుండి తీసిన వ్యర్థాలను తొలగించి సమస్యలను పరిష్కరించాలని స్థానిక కాలనీ వాసులు ఎమ్మెల్యే కు వినతి పత్రాలు అందజేశారు. ప్రజల ఫిర్యాదులపై వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు. పాదయాత్రలో కార్పొరేటర్ జేరి పోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, చిలుకా నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లే నర్సింగరావు, బిఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి గరిక సుధాకర్ లేతాకుల రఘుపతి రెడ్డి, గుడి మధు సూదన్ రెడ్డి, నేర్లం భాస్కర్ జల్లి మోహన్ పిట్టల నరేష్ ముదిరాజ్ మేకల మధుసూదన్ రెడ్డి,చింతల సదసింహారెడ్డి వి.బి. నర్సింహ ఈరెల్లి రవీందర్ రెడ్డి, కొంపల్లి రవీందర్ రాజు కుమార్ ఆకిటీ బాల్ రెడ్డి పార్నంది నర్సింగరావు, రామచర్ల బలరాం సాయిలు పురుషోత్తం రెడ్డి, వేముల పరమేష్ రామచందర్ పోచయ్య అల్లిబిల్లి మహేందర్ డివిజన్ అధ్యక్షులు సుడుగు మహేందర్ రెడ్డి కాసం మైపాల్ రెడ్డి దప్పు గిరిబాబు, పల్ల కిరణ్ కుమార్ రెడ్డి, మేకల ముత్యంరెడ్డి, పల్లే నర్సింగరావు, దాక్టర్ బి.వి. చారి ఎండి ముస్తాక్ , వేముల సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు గిల్బర్ట్, కుమారస్వామి, కోరపాక అంజి, జెసిబి రాజు, మస్క సుధాకర్, గణేష్, అశోక్, నాగిరెడ్డి ,లోకేష్, స్థానిక కాలనీవాసులు, బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డివిజన్ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

ఎల్ఐజి నుండి బస్ సర్వీసు ప్రారంభించాలి

అసిస్టెంట్ డిపో మేనేజర్ కు గోదావరి వినతి పత్రం

భారతి నగర్ జూలై 10 (యదార్థవాది) భారతి నగర్ డివిజన్ ఎల్.ఐ.జి నుండి ఆర్టీసీ **సర్వీసులను** వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి ఆర్టీసీ డిపో అసిస్టెంట్ వినతి పత్రం అందించడం జరిగింది. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలో భారతీ నగర్ డివిజన్ ఎల్ఐజి నుండి ఆర్టీసీ సర్వీసులను కొనసాగించాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజి రెడ్డి అసిస్టెంట్ డిపో మేనేజర్ ని కోరారు.ముందుగా రామచంద్ర పురం పట్టణం ఎల్ఐజి యందు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ర్యాలీగా ఎల్ఐజి బస్టాప్ వరకు రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో పటాన్ చెరు నుండి హైదరాబాదు సికింద్రాబాద్ వరకు ఎల్ఐజి, బిహెచ్ఇయల్ మాక్స్ సొసైటీ,ఎంఐజిలను కలుపుతూ ఆర్టీసీ సర్వీసులు ఉండేవని ప్రస్తుతం ఆ సర్వీసులు నిలిపి వేయడంతో ఇక్కడ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని సుమారుగా ఇక్కడ లక్ష మంది జనాభా నివసిస్తున్నారని, ఇక్కడ రవాణా వ్యవస్థ లేకపోవడంతో అనేక సమస్యలు వస్తున్నాయని అన్నారు. కావున వెంటనే ఆర్టీసీ సర్వీసులను యధావిధిగా కొనసాగించాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిపోలోని అసిస్టెంట్ మేనేజర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన అధ్యక్షులు మన్నె శ్రీకాంత్ మాజీ అధ్యక్షులు నందా రెడ్డి, లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణ, ఉపాధ్యక్షులు నారాయణ రాములు కనకరాజు రాజేంద్ర, మహిళా మోర్చా నాయకురాలు రత్నకుమారి పద్మదివ్య ఉమా బిజెపి నాయకులు లక్ష్మణ్ గౌడ్ మల్లేష్ ఓబిసి మోర్చా అధ్యక్షులు బండి యాదగిరి బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్,281 భూత్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి 282బూత్ అధ్యక్షులు రాజు పెంట రెడ్డి మురళీధర్ రెడ్డి,రాంబాబు శేఖర్ గౌడ్ శంకర్ గీత మధు తదితరులు పాల్గొన్నారు.

జల్పల్లిలో బోనాల ఉత్సవాలు

హాజరైన పిసిసి కార్యదర్శి అమరేందర్ రెడ్డి

బాలాపూర్ జూలై10 **(యదార్థవాది)** జల్పల్లి మున్సిపాలిటీ లో పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలలో టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త మనోహర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని, ఇందిరమ్మ రాజ్యం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం అధ్యక్షుడు రవికుమార్, శ్రీనివాస్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు అహ్మద్ బామ్, యూనుఫ్, వంగేటి మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కుటుంబానికి కొమ్మూరి సాయం

జనగామ జూలై 10 (యదార్థవాది) జనగామ మండలం చిట్టకోడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారబోయిన రాజు అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి 50 వేల రూపాయలు అందించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వారితో పాటు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కరుణాకర్ రెడ్డి జిల్లెల్ల సిద్దారెడ్డి లింగాల నర్సిరెడ్డి సుంకరి శ్రీనివాస్ రెడ్డి బనుక శివరాజ్ యాదవ్ మోటే శ్రీనివాస్ ఆలెటి సిద్ధి రాములు దూడల సిద్దయ్య బోట్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యదర్శిగా చంద్రశేఖర్ రెడ్డి

బాలాపూర్ జూలై10 (యదార్థవాది) మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీగా నియమించబడిన కర్నాటి చంద్రశేఖర్ రెడ్డి మంత్రి సబితా రెడ్డి నియామక పత్రం అంద చేశారు. ఈ సందర్భంగా కర్నాటి మాట్లాడుతూ తనమీద నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని, పార్టీ పటిష్టతకు కష్టపడి పనిచేస్తానని చెప్పారు. తనకు ఈ పదవి రావడానికి సహరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ముంపు బాధితుల సమస్యలపై చర్చలు

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ ను కలిసిన ఎమ్మెల్యే చెన్నమనేని

వేములవాడ జూలై 10 (యదార్థవాది) హైదరాబాదులోని సచివాలయంలో ముంపు గ్రామాల సమస్యలపై ఆవశ్యకత ను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బీ. వినోద్ కుమార్, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్ తో చర్చించిన శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు ముంపు గ్రామాల ప్రజా ప్రతినిధులు. పరిష్కారానికి అవసరమైన రు. 42 కోట్ల నిధుల విడుదలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సమస్యల ప్రాధాన్యతలను గుర్తించి వెను వెంటనే వాటి ఆమోదాలు సంబంధిత నిధుల విడుదలపై నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించడం జరిగింది. వీటితో పాటు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ రు. 42 కోట్ల బకాయిల విడుదల, మరో 43 కోట్ల మిగుల పనుల గురించి చర్చించి వీటికి సంబంధిత పరిపాలన ఆర్థిక ఆమోదాలు గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశాన్ని లో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బి. వినోద్ కుమార్ శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు జెడ్పీటీసీ మ్యాకల రవి సెస్ డైరక్టర్ చరణ్ రావు వైస్ ఎంపీపీ ఆర్.సీ రావు, పార్టీ సీనియర్ నాయకులు బూర బాబు, పాల్గొన్నారు.

చెట్ల కొమ్మల తొలగింపు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జ్యగూడ జూలై 10 (యదార్థవాది) : చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని 11కే.వి. స్నేహపురి ఫీడర్, 33/11కే. వి ఐఐసిటి సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల 11వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఎన్ రాంరెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. ఆయా సబ్ స్టేషన్ ఫీడర్ల పరిధి లోని స్నేహపురి కాలనీ, వి ఎస్ టి కాలనీ, శ్రీనగర్ కాలనీ, భవాని నగర్, సీట్ నెంబర్ 3 నుండి 5 వరకు, నాచారం మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు. అలాగే 11కె.వి. గ్రీన్ హిల్స్ ఫీడర్, స్ట్రీట్ నెంబర్ 8 సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. స్నేహ నగర్ కాలనీ, బృందావన్ కాలనీ, వివేకానంద నగర్ తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు, ప్రజలు, వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు.

కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ఇల్లందు రూరల్ జూలై 10 (యదార్థవాది) ఇల్లందు పట్టణ స్థానిక మున్సిపాలిటీ ఎదురుగా గత ఐదు రోజుల నుండి గ్రామ పంచాయితీ వర్కర్లు చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి పంచాయతీ కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలిపిన హ్యూమన్ రైట్స్ టౌన్ ప్రెసిడెంట్ ఆవునూరు గణేష్ , హ్యూమన్ రైట్స్ మండల ప్రెసిడెంట్ పొడుగు రాంబాబు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా 19 వేల రూపాయల వేతనం ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత భీమా సౌకర్యం కల్పించాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి పర్మనెంట్ ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిన నేటికీ తెలంగాణలో ఉద్యోగాల నోటిఫికేషన్ లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్,ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖని (యదార్థవాది): గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంజయ్ గాంధీనగర్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు ఆధ్వర్యంలో 30 మంది అధికారులు, సిబ్బందితో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజలతో ఏసీపీ మాట్లాడుతూ.. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నామని,ప్రజల రక్షణ,భద్రత పోలీస్ బాధ్యత అని, కాలనీ లలో కొత్త వ్యక్తులు,నేరస్తులు,షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని,యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలు,మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్ లకు,వాట్సాప్ కాల్స్ కు స్పందించవద్దని,ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని లేని యెడల తగు చర్యలు ఉంటాయని తెలిపారు.వాహన పత్రాలు సరిగా లేని బైకులు 55,ఆటోలు 9,కార్ 1 లను సీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ సీఐ లు ప్రమోద్ రావు,ప్రసాద్ రావు,ఎస్ ఐ లు సమ్మయ్య,స్వామి,వెంకట్ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఖని వన్‌టౌన్ పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

హమాలీల కూలీ రేట్లు పెంచక పోతే సమ్మె తప్పదు

ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్

గోదావరిఖని (యదార్థవాది): గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో సోమవారం హమాలీ కార్మికుల సమస్యల గురించి సంఘం జిల్లా నాయకులు కండె లక్ష్మయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ యొక్క సమావేశంలో కూరగాయల మార్కెట్ జిల్లా హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు,ఏఐటియూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏ. గౌస్ పాల్గొని మాట్లాడుతూ కూరగాయల మార్కెట్లో పనిచేస్తున్న హమాలి కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లను పెంచాలని కూరగాయల మార్కెట్ హోల్ సేల్,రిటైల్ వ్యాపారులను డిమాండ్ చేశారు. కూరగాయల మార్కెట్‌లో పనిచేసే కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకసారి ధరల పెరుగుదల దృష్ట్యా కూలీ రేట్లను పెంచాల్సి ఉండగా గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో రెండు సంవత్సరాలు పూర్తయి మరో రెండు సంవత్సరాలు కావస్తున్నా వ్యాపారులు హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచకపోవడం దారుణమని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికులకు కూలీలు పెంచాలని,మార్కెట్ లో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని,తక్షణమే కార్మికులకు కనీస వసతులు, నైట్ అలవెన్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హమాలి కార్మికులందరికీ యూనిఫామ్, మెడికల్ అలవెన్స్, ఇన్సూరెన్స్ ఇవ్వాలని,పని స్థలాల్లో ఏమైనా ప్రమాదం జరిగితే వెజిటేబుల్ అసోసియేషన్ పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు. హమాలీ కార్మికుల పలు సమస్యలపై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వెజిటేబుల్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మార్కెట్ అధ్యక్ష ,కార్యదర్శులకు రెండు నెలల కింద ఇవ్వడం జరిగిందని, కాని ఇప్పటి వరకు దీని పై ఎలాంటి చర్చలు జరుపకుండా, సమస్యలను పరిష్కరించకుండా వ్యాపారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇకనైనా హమాలి కార్మికుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని కూలీ రేట్లను పెంచాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు,సమ్మె చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు శనగల శ్రీనివాస్,ఎం.డి.జానిమియా, గాలిపెల్లి సతీష్, బండారి రవిందర్, కౌటం రవిందర్, గొర్రె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల అవగాహన లోపం.. అస్తవ్యస్తంగా మారిన రాష్ట్రం

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవ్

విశాఖట్నం, జూలై 10 (యదార్థవాది): రాష్ట్రంలో అనేక రకాల పనులు కేంద్రం చేస్తున్న సాయంతో నిర్వహించడం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవ్ పేర్కొన్నారు. ఆ పనులు ఏ కారణం చేత ఆగిన కేంద్రమే పనులు ఆపేసిందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందని విశాఖపట్నం బ్లూ ఫ్లాగ్ బీచ్ రుషికొండకు సంబంధించి మంత్రి అమర్నాథ్ రుసుము వసూలు చేస్తున్నామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అది కేంద్రం చెప్పడంతోనే వసూలు చేస్తున్నామని ఒక అబద్ధాన్ని ప్రచారం చేశారని ఇటు ప్రజల నుంచి అటు రాజకీయ పార్టీల నుంచి వస్తున్న వత్తిడితో వారిపై నెపాన్ని తగ్గిన ప్రభుత్వం అనుమతినిచ్చిందని విషయంలో స్పష్టత ఇవ్వలేదని ఆయన అన్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వాన్ని అభాసు పాలు చేసేందుకే ఈ రుషికొండ బీచ్ రుసుము వసూళ్లలో కేంద్ర ప్రభుత్వం పేరును వాడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. గతంలో కూడా స్వచ్ఛభారత్ కు సంబంధించిన నిధులు కూడా కేంద్రం చెబుతున్నా ఇవ్వలేదని ఆయన అన్నారు. బుషికొండ బీచ్ లో 2019 నుండి బ్లూ ఫ్లాగ్ బీచ్ గా రూపాంతరం చేసి సుమారు 12 కోట్ల రూపాయలు నిధులు ఆ బీచ్ కి కేటాయించడం జరిగిందని దేశవ్యాప్తంగా 12 బీచ్ లు ఈ విధంగా అభివృద్ధి చేస్తున్నామని ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు చేసే ప్రయత్నంలో భాగంగా ఈ బీచ్ ను అభివృద్ధి చేయడం జరిగిందని ఈ బీచ్ ల అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర తూనుమని ఆయన అన్నారు. బ్లూ ఫ్లాగ్ ప్రోగ్రామ్ అనేది ఒక అంతర్జాతీయ కార్యక్రమం దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి అసలు అవగాహన ఉందా అని ఆయన ప్రశ్నించారు. బీచ్ లో అభివృద్ధి చేసి తద్వారా పర్యాటకంగా నిధులు సమకూర్చే ప్రయత్నాలు చేయాలని కేంద్రం సూచిస్తే దానిని వక్రీకరిస్తూ అనధికారిక వసూళ్లకు ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బూజింపు పూర్తి స్థాయిలో నిర్వహణం చేసిందని పరిశ్రమల విషయానికొస్తే ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాష్ట్రానికి వచ్చింది లేదని మొన్న జరిగిన సీఐఐ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం సృష్టమైన వైఖరితో ముందుకు వెళ్లలేదని ఆడాయ వనరులపై ఆలోచన చేయకుండా కేవలం ప్రజలపై భారాలు వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని ఈ ఆలోచన విధానాన్ని తమ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఇప్పటికైనా ఇటువంటి ఆలోచన విధానం మార్చుకొని క్రమమైన మార్గంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు ప్రణాళికలు రచించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ప్రకాష్ రెడ్డి బీజేపీ పార్వతీపురం ఇంచార్జ్, సురేంద్ర మోహన్ బిజెపిఎం రాష్ట్ర అధ్యక్షులు వనేషీ బిజెపి ప్రధాన కార్యదర్శి సుజాత జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రోహిణి దిలీప్ అశోక్ స్పంధన తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు.. వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలి

సిబిఐటి కళాశాల ప్రిన్సిపాల్ ప్రాఫెసర్ సి.వి. నరసింహులు

రాజేంద్రనగర్, జూలై 10 (యదార్థవాది): ఒక భూమి ఒక కుటుంబం ఒక భవిష్యత్తు అనే థీమ్‌తో ఇన్ భగీధార జి 20 కార్యకలాపాలో భాగంగా యూజీసి అన్ని ఉన్నత విద్యా సంస్థలను ఆదేశించింది. అందులో ఒక లక్ష్యాన్ని చేరుకోవడానికి సిబిఐటి కళాశాల వైజ్ఞాన్ స్వాస్థ్య క్లబ్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం 10 నుండి 15 వ తేదీల వరకు ఒక కార్యాచరణ అధారిత కార్యక్రమం సాహసం నిర్వహిస్తోందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రాఫెసర్ సి.వి.నరసింహులు తెలిపారు.ఈ సందర్భంగా ఈవెంట్ పోస్టర్‌ను ప్రిన్సిపాల్ విడుదల చేశారు. విద్యార్థుల స్వీయ రక్షణ సమయపాలన వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని ఆత్మవిశ్వాసంతో తమ లక్ష్యసాధనకు కృషి చేయాలని ఆయన తన ప్రసంగంలో ఉద్బోధించారు. కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ బిజా మేరీ చెరియన్ డైరక్టర్ స్టూడెంట్ ఎఫైర్స్ స్టూడెంట్ ప్రోగ్రెమ్ ప్రాఫెసర్ సి.వి.ఆర్. రవీంద్రారెడ్డి ప్రథమ సంవత్సరము కో.ఆర్డినేటర్ ప్రాఫెసర్ బి.శ్రీనివాస్ రెడ్డి పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి.ఎన్.ఆర్.ప్రసాద్ ఫ్యాకల్టీ కో.ఆర్డినేటర్లు చైతన్య స్వాస్థ్య క్లబ్ డా.పి.వి.నాగ ప్రహ్లాద్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్‌లతో పాటు క్లబ్ విద్యార్థి బృందం ముదుల్ రెడ్డి సుహీయాన్ అహ్మద్ త్రావ్య పాఠియా సహస్ర పంశీ మైత్రి ఎంఎస్ బిందు లక్ష్మి అభిరామ్ రెడ్డి తదితర కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాము

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జూలై 10 (యదార్థవాది): శైలార్తేస్‌పల్లి డివిజన్ పరిధి లక్ష్మణ్ కాలనీలో స్థానిక నాయకులతో కలిసి పర్యటన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.స్థానికుల ద్రైనేజీ సమస్యను ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరించడమే ప్రథమ ప్రాధాన్యతగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. వెంటనే అంచనలు తయారు చేసి ప్రతిపాదనలు పంపించాలని జలమండలి అధికారులను ఆదేశించారు. మధుబన్ కాలనీలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు పూర్తి చేయాలని జొనల్‌ఎంసి అధికారులను ఆదేశించారు.కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసి అనంతరం కాలనీలో గల పార్క్ స్థలం పరిశీలించారు. పార్క్ ప్రహరీ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు అయ్యాయని వెంటనే పనులు ప్రారంభిచాలని సూచించారు. అనంతరం ఎంబీపీఎస్ స్కూల్ ను సందర్శించి మధ్యాహ్నభోజనం పరిశీలించారు.తరుగతి గదిలో విద్యార్థులను భోజనం గురించి వారు ఎలా చదువుతున్నారు పాఠశాలలో ఏదైనా సమస్యలు ఉన్నాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థుల సంఖ్యకు తగిన ఉపాధ్యాయులు లేరని పాఠశాలకులో తరగతి గదులు సరిపోవడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మన బస్తి మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల తరగతి గదిని రిపైస్తామని ఉపాధ్యాయుల కొరత గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సహకారంతో నియోజక వర్గంలోని అన్ని బస్తీ కాలనీలను అభివృద్ధి చేస్తానన్నారు. నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో స్థానికులను ప్రధానంగా వేధిస్తున్న డ్రైనేజ్ సమస్య శాశ్వత పరిష్కారంతో పాటు బస్తీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మొఘల మనబడి కల్పనలో రాజీ పడేది లేదన్నారు. బస్తి పర్యటనలో ఆయా శాఖల మున్సిపల్ అధికారులు హెచ్‌ఎండబ్ల్యు ఎన్ఎ జిఎం జమీల్, డివిజన్ అధ్యక్షుడు ప్రేమ్ గౌడ్ మహిళా అధ్యక్షురాలు వజ్రమ్మ యాదగిరి బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త పాడే మోసిన కోమటి రెడ్డి

అడ్డగూడూరు, జూలై 10 (యదార్థవాది): యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పలు కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.అందులో భాగంగా అడ్డగూడూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది వారి డిమాండ్ల కోసం చేస్తున్న దీక్షలో పాల్గొని ఆర్థిక సహాయం 10 వేల రూపాయలు అందజేశారు. అనంతరం మునాయకుంట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కడారి వెంకన్న మాజీ ఉప సర్పంచ్ (45) అనారోగ్యం కారణంతో నార్కట్ పల్లిలోని కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఏ ఆపద ఉన్న నేనున్నానని చేమీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలాద్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్ రాజ్, మండల పార్టీ అధ్యక్షులు లింగయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రవి ఇటికల చిరంజీవి, రాచకొండ రమేష్ వల్లంబట్ల రవి, గూడెపు పాండు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఖుర్రు అనిల్ ఉప్పల శాంతి కుమార్, పలు గ్రామాల ఎంపిటిసిలు సర్పంచులు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

ఆలయ నిర్మాణానికి సాయం చేయండి

బొంతుకు విజ్ఞప్తి చేసిన కుమ్మరి సంఘం నేతలు

కాప్రా, జూలై 10 (యదార్థవాది): కుషాయిగూడ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాబోయే బోనాల పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ నిర్మాణం పనులకు ఆర్థిక సాయం కోసం మాజీ మేయర్ బొంతు రామ్మోహన్,చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌లను కోరడం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం పరిదిలోని కుషాయిగూడకు వెందిన కుమ్మరి సంఘం సభ్యులు సోమవ్వ ఆలయం నిర్మాణం పనులకు సంబంధించి బొంతు రామ్మోహన్ దంపతులను కలిసి, ఆర్థిక సాయం చేయాలని కోరారు. అనంతరం కుమ్మరి సంఘం అధ్యక్షుడనను సాయకాలంగా స్పందించిన బొంతు రామ్మోహన్ దంపతులు తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బొంతు రామ్మోహన్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, టెంపుల్ కమిటీ సభ్యులు ఈశ్వర్, జనార్ధన్, లక్ష్మణ్, సన్నీ, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి

నిజామాబాద్ (యదార్థవాది): అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు నల్ల చొక్కాలు ధరించి స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి బస్టాండ్ భగత్ సింగ్ చౌరస్తా రైల్వే ఓవర్ బ్రిడ్జి మార్కెట్ యార్డ్ దుబ్బ చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి ఆడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతి పత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మొహాన్, ఏ రమేష్ బాబు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల ఆయాల నమనల్లల పరిష్కరించాలని అనే సార్లు అధికారులకు ప్రభుత్వానికి విన్నవించుకున్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో సోమవారం చేపట్టిన కార్యక్రమం గా నిర్వహించడం జరిగిందని చారు తెలిపారు.. అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఏఎన్ఎంలు అమలు జరపాలని, హెల్త్ స్కీమ్‌ను ప్రకటించి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని, సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాట్యూటీ సెటిల్మెంట్ సౌకర్యాన్ని కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు 5లక్షలు ఆయాలకు 3లక్షలు ఇవ్వాలని పది సంవత్సరాల నుండి బకాయి ఉన్న డిఏడిఏ లను చెల్లించాలని, అధికారుల వేధింపులను నిరోధించాలని చారు కోరారు.. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు దేవగంగు, ప్రధాన కార్యదర్శి సృష్ట, సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వై గంగాధర్, సిఐటియు నాయకులు కే రాములు, అంగన్వాడీ యూనియన్ నాయకులు చంద్రకళ, వాణి, సూర్య కళ, జ్యోతి, గోదావరి, యమున, లక్ష్మి, తదితరులతోపాటు పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

హాఫ్ మారథాన్ రోడపత్రిక ఆవిష్కరణ

సిద్దిపేట (యదార్థవాది): సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల ఆగస్టు 6న నిర్వహించబోయే హాఫ్ మారథాన్ రన్ గోడపత్రికను సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టియుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు రంగారావి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాఫ్ మారథాన్ రన్ కు జర్నలిస్టుల సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.అందరికీ ఆరోగ్యం సంపదమే లక్ష్యంగా పనిచేస్తున్న సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులకు మా సహకారం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే హాఫ్ మారథాన్ పీటల్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు,ఆసక్తి గల అభ్యర్థులు ప్రతిరోజూ వివిధ రకాల వ్యాయామాలు చేస్తున్నవారు ఈ రన్ లో పాల్గొనాలన్నారు. సిద్దిపేట జిల్లా జర్నలిస్టులు అందరూ ఈ రన్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిద్దిపేట ఆఫ్ మారథాన్ రన్ సిద్దిపేట పట్టణ అందాలను ప్రపంచానికి పరిచయం చేసేదిగా ఉంటుందని అదేవిధంగా గ్రామిణ ప్రాంతాల్లో ఉంటున్నటువంటి క్రీడాకారుల్లో మారథాన్ పరుగును తెలియజేయటకం, ప్రోత్సహించేందుకు హాఫ్ మారథాన్ రన్ నిర్వహిస్తున్నారని అన్నారు. ఇది గ్రామిణ క్రీడాకారులకు గొప్ప అవకాశమని %డ్డజూం://బష్23.ఇన301.ఏ6ఏ% ఈ లింక్ ద్వారా అందరు రిజిస్టర్ చేసుకోవాలన్నారు.. కార్యక్రమంలో జర్నలిస్టులు యాదవ్ రెడ్డి, సంజీవరెడ్డి, పాండు, రామకృష్ణ, సింగాజు మురళీకృష్ణ ఆచార్యులు, జాని యూసుఫ్, గోనే రాజేశ్వర శర్మ సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు బాపిరెడ్డి, రాజు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బంది దీక్షకు మద్దతు ప్రకటించిన బీఎస్పీ పార్టీ

గోదావరిఖని (యదార్థవాది): అంతర్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపడుతున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని బిఎస్పీ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ సోమవారం కలిసి బిఎస్పీ పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని సంఘీభావం తెలిపారు.అనంతరం గోలివాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న పోరాటానికి బీఎస్పీ పార్టీ పక్షాన సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని,గ్రామ పంచాయతీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. కనీస వేతనం రూ 19,000 లు అమలు చేయాలని,ఈఎఫ్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, మల్టిపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చిలుక రాంమూర్తి, ఏ.రాజేందర్, ముమ్మద్ పాషా, బీ.శ్రీనివాస్,తూమారి శ్రీనివాస్,మారెం నరేష్, కొండ కరుణాకర్ రావు, తమనవేని శంకర్, రాపేలు చిద్యాకర్ రావు, తిగుట్ల దేవరా, కంతె నిుంరయ్య, ఉప్పులేటి మధుకర్, కాంపెల్లి శంకర్, కొల్లూరి మల్లేష్, బిలుక మల్లయ్య, ఉప్పులేటి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి భూ దానం

ధర్మారం, జూలై 10 (యదార్థవాది): కాయంపేట గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల విలువగల భూమిని లింగాల నమవీత కృష్ణారావు పేరుమీద మేదారం మాజీ ఏసిపిఎన్ వైస్సార్ ఎల్.వి.నర్సింగరావు భూమిని దానం చేసినారు.కాయంపేట గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామపంచాయతీ కొరకు భూమి దానం చేసిన ఎల్.వి. నర్సింగరావు కు సర్పంచ్ సాయికుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయికుమార్ ఉప సర్పంచ్ బద్దం శ్యామల - తిర్మల్ రెడ్డి,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు రైతులు రాజేశం,తిరుపతి,మధు, రాజిరెడ్డి,సోగర్,సత్యయ్య,శంకరయ్య, మహిళలూ పబ్లవ్యకల,పాల్గొన్నారు.

ఎంఎంటీఎస్.. రైల్ స్టేషన్ ఏర్పాటు చేయండి

రైల్వే అధికారులకు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ ప్రభుదాస్

మౌలాలి, జూలై 10 (యదార్థవాడ): మీర్ పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లో ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసి డివిజన్ ప్రజలకు రైల్వే సేవలు అందుబాటులోకి తేవాలని రైల్వే ప్రాజెక్ట్ జాయింట్ జనరల్ మేనేజర్ గూడ శ్రీనివాస్ ను సికింద్రాబాద్ లోని భవన లో కలిసి కార్పొరేటర్ కొరపోతుల ప్రభుదాస్. అనంతరం ప్రభుదాస్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొరపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ మౌలాలి రైల్వే స్టేషన్ మారుగా ఉండటం వల్ల డివిజన్ పరిధిలోని దాదాపు 20 కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంఎంటీఎస్ రైల్వే సేవలు హెచ్ బీ కాలనీ ప్రజలకు అందించాలని ఉద్దేశంతో ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ ను హెచ్ బీ కాలనీలో ఏర్పాటు చేయాలని రైల్వే ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు సుభోదర్ రెడ్డి, మల్లారెడ్డి, మల్లేష్ గౌడ్, దాసు అమర్ బాబు, కేసి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం.. బకాయిలు చెల్లించండి

సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

ఖమ్మం, జూలై 10 (యదార్థవాడ): గ్రామ పంచాయతీ వర్కర్ల, మధ్యాహ్న భోజన వర్కర్ల నమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ డిమాండ్ చేశారు.ఈనెల ఆరు నుంచి గ్రామ పంచాయతీ వర్కర్ల తమను వర్కినెంట్ చేయాలని, కనీస వేతనాన్ని అమలు చేయాలని ఆందోళన చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవడం అత్యంత బాధాకరమన్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రభుత్వం కోట్లాది రూపాయల బకాయి పడిందని ఆ బకాయిలను తక్షణమే విడుదల చేసేవిధంగా చర్యలు తీసుకుని మధ్యాహ్న భోజన వర్కర్ల ఆందోళనను విరమింపజేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు.ప్రభుత్వం సమ్మెకు ప్రత్యామ్నాయం చూడడమో, సమ్మెను అణిచివేయడమో కాకుండా సానుకూల పరిష్కారాన్ని చూపాలని ఆయన కోరారు. కార్మిక వర్గ ఐక్యతకు సిపిఐ పూర్తి మద్దతును తెలియజేస్తుందని ప్రసాద్ తెలిపారు.ప్రభుత్వ పక్షులో సిపిఐ కూడా ప్రభుత్వ ఆందోళనను చేపడుతుందని ఆయన హెచ్చరించారు.

యదార్థవాది NEWS డిజి తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్

తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారిగా

స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫోటోగ్రాఫర్లు, జిల్లా క్రైమ్ రిపోర్టర్లు.

నియోజకవర్గం ఆర్‌సీ ఇంచార్జీలు

మరియు మండల రిపోర్టర్లు కావలెను.

సీనియర్ రిపోర్టర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించగలరు:

8500765666 / 7382765666

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103.
TEL TEL No.: 02022, PUBLISHED FROM: 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. Phone: 8500765666 / 7382765666 E-mail: yaadharthavaadhi@gmail.com